జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php



కావలెను
రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.
ప్రతి వాలంటీర్ కు
నెలకు Rs.25,000/-
Salary ఇవ్వబడును.
విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.
ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా
మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.
లేదా ఈ క్రింది నెంబర్
7660027683 కి వాట్సాప్ చేయగలరు.



సంపుటి 16 సంచిక 25 విశాఖపట్నం ఆదివారం 17 సెప్టెంబరు 2023 8 పేజీలు వెల : 5.00


## " వైఎస్సార్ కాపు నేస్తం "
# నిధులను విడుదల చేసిన జగన్



నిడదవోలు (తూర్పు గోదావరి) : నాలుగో విడతలో భాగంగా ... " వైఎస్సార్ కాపు నేస్తం " నిధులను సిఎం జగన్ బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో విడుదల చేశారు. అర్హులైన 3,57,844 మంది లబ్ధిదారులకు రూ.536.77 కోట్ల మేర ఆర్థిక సాయాన్ని విడుదల చేశారు. శనివారం నిడదవోలులో సిఎం జగన్ పర్యటించారు. సెయింట్ ఆంబ్రోస్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసి సభాస్థలి వద్దకు చేరుకుని నిధులు విడుదల చేశారు.అనంతరం సిఎం జగన్ మాట్లాడుతూ ... అందరి ఆశీస్సుల తో మంచి కార్యక్రమం కొనసాగిస్తున్నామన్నారు. అందరి ప్రేమాభిమానాలకు చేతులు జోడించి కఅతజ్ఞతలు చెబుతున్నానన్నారు. కాపునేస్తంతో ఒంటిరి మహిళలకు మేలు చేస్తున్నామని తెలిపారు. వరుసగా ఐదేళ్లపాటు రూ.75 వేలు ఆర్థిక సాయం అందిస్తున్నామని సిఎం తెలిపారు. 3,57,844 మందికి రూ.536.77 కోట్లు జమ చేస్తున్నామన్నారు. లంచాలు, అవినీతికి తావులేకుండా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని చెప్పారు. కాపు నేస్తంతో 4 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు లబ్ధిచేకూరిందని, 45 నుంచి 60 ఏళ్ల అక్క చెల్లెమ్మలకు అండగా నిలిచామని ముఖ్యమంత్రి తెలిపారు.45 ఏళ్ల నుంచి బాబు దోపిడీ నే రాజకీయంగా మార్చుకున్నారని సిఎం జగన్ విమర్శించారు. ఓటుకు నోటు కేసులో చంద్రబాబు అడ్డంగా దొరికిపోయారని అన్నారు. ఆడియో టేపుల్లో బ్లాక్ మనీ పంచుతూ అడ్డంగా దొరికారని అన్నారు. సాక్ష్యాధారాలతో సహా దొరికినా బుకాయిస్తున్నారని చెప్పారు. బాబు దొంగతనాల్లో వీరంతా వాటాదారులేనన్నారు. ప్రశ్నిస్తా ప్రశ్నిస్తా అన్నవాడు ప్రశ్నించడు అని .. ఎల్లో మీడియా నిజాలను చూపించదు అని... ఎల్లో మీడియా చంద్రబాబు అవినీతి పై మాట్లాడదు అని.. నిస్సిగ్గుగా చంద్రబాబుకు వీరంతా సపోర్ట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. లేని కంపెనీని ఉన్నట్టుగా ఫేక్ అగ్రిమెంట్ సఅష్టించారని సిఎం జగన్ ఆరోపించారు. స్కిల్ స్కామ్ సూత్రధారి, పాత్రధారి చంద్రబాబేనన్నారు. ఫేక్ అగ్రిమెంట్ తో ప్రభుత్వ ఖజానా దోచేశారని దుయ్యబట్టారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కారని అన్నారు. సీమెన్స్ కంపెనీ తమకు సంబంధం లేదని చెప్పిందని, ఫేక్ అగ్రిమెంట్ దొంగలను ఇప్పటికే ఈడీ అరెస్ట్ చేసిందని తెలిపారు. ఒత్తిడి తీసుకొచ్చి సంతకాలు పెట్టి నిధులు దోచేశారని అన్నారు.



### శ్రీశైల దేవస్థానం ఈవో లవన్నకు జైలు శిక్ష

అమరావతి: శ్రీశైల దేవస్థానం ఈవో లవన్నకు హైకోర్టు నెలరోజుల జైలు శిక్ష విధించింది. లవన్న గతంలో కడప మున్సిపల్ కమిషనర్ గా పనిచేసే సమయంలో హౌసింగ్ బోర్డు కాలనీలోని పద్మావతి బాయికి చెందిన షాపులను, ఇంటి పై భాగంను మునిసిపల్ అధికారులు కూల్చేస్తున్నారంటూ 2020లో హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. అయితే కోర్టు ఆదేశాలున్నా తన ఇంటిని కూల్చేశారని ఆమె మళ్లీ హైకోర్టులో పిటిషన్ వేసింది. పిటిషన్ విచారించిన కోర్టు లవన్నకు జైలుశిక్ష విధించింది.

### భావ ప్రకటనా స్వేచ్ఛతో ..
## విద్వేషపూరిత ప్రసంగాలు చేయకూడదు




చెన్నై : తమిళనాడు ముఖ్యమంత్రి తనయుడు, మంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా దుమారం రేపాయి. ఈ నేపథ్యంలో సనాతన ధర్మంపై ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలపై మద్రాస్ హైకోర్టు స్పందించింది. భావ ప్రకటనా స్వేచ్ఛ ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కే.. కానీ ఆ హక్కుతో విద్వేషపూరిత ప్రసంగాలు చేయకూడదని మద్రాస్ హైకోర్టు తెలిపింది. ఇటీవల స్థానిక ఆర్ట్స్ కాలేజీలో నిర్వహించిన 'సనాతన ధర్మం నిర్మూలన' సదస్సుకు తమిళనాడు క్రీడా మంత్రి ఉదనిధి స్టాలిన్ హాజరై ప్రసంగించారు. సనాతన ధర్మం మహిళా సాధికారతకు వ్యతిరేకమని, కులాల వారీగా విభజిస్తుందని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలకు వ్యతిరేకంగా.. అసలు ఈ డిబెట్ కార్యక్రమాన్ని నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తూ.. ఎలాంగోవన్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్ శేషసాయి మాట్లాడుతూ.. 'సనాతన ధర్మం అనేది శాశ్వత కర్తవ్యాల సమాహారం.

## స్క్రబ్ టైఫస్ కలకలం..
# ఏపీలో కొత్త రకం వ్యాధి



అమరావతి: అసలే వర్షాకాలం. రోగాలు ప్రబలే సమయం. ముఖ్యంగా టైఫాయిడ్, మలేరియా, చికూన్గునియా తదితర జ్వరాలు జిల్లా ప్రజలనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా గల ప్రజలను పట్టి పీడిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలనే కేరళలో కొత్తరకం వైరస్ వలన ఇప్పటివరకు మూడు మరణాలు సంభవించగా ఏపీలో తానేమి తక్కువ కాదనే రీతిలో ఆంధ్రప్రదేశ్‌లో కొత్తరకం జ్వరం కలకలం రేకెత్తిస్తోంది. రెండు రోజులు క్రితం శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం రూరల్ పరిధిలోని పోతుకుంట పంచాయతీలో మధు (20) అనే యువకుడు స్క్రబ్ టైఫస్ అనే జ్వరంతో మృతి చెందాడు. ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఇదే మొదటి మరణమని జిల్లా వైద్యాధికారులు నిర్ధారించారు. విషయం తెలిసిన వెంటనే వైద్యాధికారులు అప్రమత్తమై పోతుకుంట పంచాయతీ పరిధిలో వైద్య బృందంతో వెళ్లి తక్షణ చర్యలు కింద పలు కార్యక్రమాలు చేపట్టారు. ఇది మనుషుల నుంచి మనుషులకు రాదని, కీటకం కుట్టినప్పుడు ఆ కీటకంలోని బ్యాక్టీరియా ద్వారా మనిషికి సోకి తద్వారా స్క్రబ్ టైఫస్ జ్వరం వచ్చి శరీరంలోని అన్ని భాగాల పైన దీని ప్రభావం అధికమై మనిషి చనిపోయే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు.

## కెనడా- భారత్ వాణిజ్య చర్చలకు బ్రేక్



న్యూఢిల్లీ : కెనడా- భారత్‌ల మధ్య రాజకీయ విబేధాల కారణంగా వాణిజ్య చర్చలకు బ్రేక్ పడింది. ఈ ఏడాది ప్రారంభంలో ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. అయితే ఇరు దేశాల మధ్య ఖలిస్తాన్ వేర్పాటువాదంతో తలెత్తిన సమస్యల వల్ల ఇరుదేశాలు వాణిజ్య ఒప్పందానికి సుముఖత వ్యక్తం చేయడం లేదు. ఇటీవల ఢిల్లీలో జరిగిన జి -20 సమావేశాల్లో కూడా ప్రధాని మోడీ కెనడా ప్రభుత్వాన్ని విమర్శించారు. ఖలిస్తాన్ మద్దతదారులు భారత దైత్యకార్యాలయాలపైనా, ప్రార్థనామందిరాలపైనా దాడి చేయడం, భారతీయుల్ని బెదిరించడం వంటి చర్యలు హింసను ప్రేరేపిస్తుందని.. ఈ చర్యలను భారత్ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని మోడీ స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారిపై చర్యలు తీసుకోవాలని కెనడా ప్రభుత్వాన్ని ఇటీవల కేంద్రం కోరింది. అయితే ఖలిస్తాన్ మద్దతుదారుల దాడులపై కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో స్పందించారు. హింస నిరోధించడానికి ప్రయత్నిస్తున్నట్లు ఆయన ఇటీవల మీడియాతో అన్నారు. అయితే శాంతియుత నిరసన స్వేచ్ఛను కెనడా ఎల్లప్పుడూ కాపాడుతుందని ట్రూడో మీడియాకు వెల్లడించారు. ఈ నేపథ్యంలో అక్టోబర్‌లో జరగాల్సిన వాణిజ్య మిషన్‌ను వాయిదా వేయాలని నిర్ణయించుకున్నట్లు కెనడా వాణిజ్య మంత్రి మేరీ ఎన్జీ నిర్ణయించారు. ఈ విషయాన్ని వాణిజ్య శాఖ అధికార ప్రతినిధి ప్రకటించారు. అయితే వాయిదా వేయడానికి గల కారణాలను మాత్రం కెనడా వెల్లడించలేదు.

# కొబ్బరి రైతు విలవిల

### కనీస ధర రూ.15 ఇవ్వాలి
### రైతులను దోచేస్తున్న దళారీ వ్యవస్థ
### నేడు కొబ్బరి రైతుల రాష్ట్ర సదస్సు



ఏలూరు ప్రతినిధి : కొబ్బరి సాగు చేసే రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. సరైన ధర లేక రైతులు కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్నారు. కొబ్బరి రైతుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో వారికి ఏం చేయాలో అర్థంకాని పరిస్థితి నెలకొంది. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో శనివారం కొబ్బరి రైతుల రాష్ట్ర సదస్సు జరుగనుంది. కొబ్బరి రైతుల సమస్యలపై ఆ సదస్సులో పలు తీర్మానాలు చేయనున్నారు.

కొబ్బరి ఉత్పత్తిలో రాష్ట్రం నాలుగో స్థానంలో ఉంది. దాదాపు 3.50 లక్షల ఎకరాల్లో కొబ్బరి సాగుతోంది. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో దాదాపు 50 వేల ఎకరాల్లో రైతులు కొబ్బరి సాగు చేస్తున్నారు. ఎరువులు, పురుగు మందుల ధరలు పెరిగిపోవడంతో ఎకరా కొబ్బరి సాగుకు రూ.40 వేలు వరకు పెట్టుబడి పెట్టాల్సి వస్తోంది. చెట్టు నుండి కాయలు తీసి గుట్టగా వేసేందుకు ఒక్కో కాయకు రూ.3 ఖర్చవుతోంది. కొబ్బరి కాయకు వ్యాపారులు రైతులకు ఇచ్చే ధర ఆరేడు రూపాయలకు మించడం లేదు. ఇది చాలదన్నట్లు వంద కొబ్బరికాయలు కొనుగోలు చేస్తే పది కాయలు ఉచితంగా తీసుకునే సంప్రదాయం నడుస్తోంది. ఎకరా విస్తీర్ణంలో 60 వరకు కొబ్బరి చెట్లు ఉంటాయి. గతంలో ఒక్కో కొబ్బరి చెట్టుకు రూ.వెయ్యి నుంచి రూ.1200 వరకు ఇచ్చి వ్యాపారులు కొనుగోలు చేసేవారు. ఇప్పుడు ఒక్కో చెట్టుకు రూ.600 నుంచి రూ.700 మాత్రమే ఇస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. గతంలో ఎకరాకు రూ.60 వేలు ఆదాయం రాగా ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండాపోయింది. మోడీ సర్కార్ విదేశీ కొబ్బరి దిగుమతులకు అవకాశం కల్పిస్తోంది. కొబ్బరి మార్కెట్ పూర్తిగా వ్యాపారుల కంబంధహస్తాల్లోనే నడుస్తోంది. కొబ్బరికాయ ధర కనీసంగా రూ.15 ఉంటే రైతులకు గిట్టుబాటు అయ్యే అవకాశం ఉంటుందని రైతులు కోరుతున్నారు. శనివారం జరగబోయే కొబ్బరి రైతుల రాష్ట్ర సదస్సులో పలు డిమాండ్లను ప్రభుత్వం ముందుంచే అవకాశం ఉంది. కొబ్బరి సాగయ్యే అన్ని జిల్లాల్లో నాఫెడ్, ఆయిల్‌ఫెడ్ ద్వారా కొబ్బరి పంటను కొనుగోలు చేయాలని ఏపి రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్ చేశారు.


జై భీమ్
బహుజన రాజ్యాధికారం రావాలని
59 కులాల్లో ఉన్న నాయకులు
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితికి
మద్దతు ఇస్తున్నారు
శివ భాగ్య రావు బహుజన్,IRS-vrs
నేషనల్ కన్వీనర్
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
జై పూలే జై భీమ్ జై బహుజన్ జై భారత్

## ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన ఉప్పల హారిక



మచిలీపట్నం సెప్టెంబర్ 16 ప్రజాపాలన :కృష్ణా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారికా రాము జిల్లా పరిషత్ లో ఉద్యోగం చేస్తూ మరణించిన ఉద్యోగుల కుటుంబాల కు కారుణ్య నియామకాలను మచిలీపట్నం జిల్లా పరిషత్ కార్యాలయంలో శనివారం నాడు నియామక ఉత్తర్వులను అందజేశారు. మండల పరిషత్ కార్యాలయాలలో ఇంజనీరింగ్ కార్యాలయాలలో ఉద్యోగ నియమకాలను జూనియర్ అసిస్టెంట్ -5, టైపిస్ట్-7, ఆఫీస్ సబార్డినేట్-2 ఉత్తర్వులను లాబ్, లైబ్రరీ అసిస్టెంట్ లకు జూనియర్ అసిస్టెంట్(2) లు గా పదోన్నతి కల్పించి మొత్తము 16 మందికి నియామక ఉత్తర్వులు అందజేశారు ఉప్పల హారిక. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వీర్ల జ్యోతి బసు ,ఉప ముఖ్య కార్యనిర్వణాధికారి జి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యలే సమస్యకు పరిష్కారం కాదు

**మానసిక వైద్యనిపుణరాలు డాక్టర్ ఎన్ తేజస్విని**



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 16 : విశాఖపట్నం జిల్లా హాస్పిటల్ సర్వీసుల కోఆర్డినేటర్ డాక్టర్. రమేష్ కిషోర్‌లి గారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా గత. వారం రోజుల నుండి నిర్వహిస్తున్న ప్రపంచ ఆత్మహత్యల నిరోధక దినోత్సవంలో భాగంగా ఈరోజు నడింపల్లి సత్యనారాయణ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో ఇంజనీరింగ్ విద్యార్థులకు ఆత్మహత్యలపైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ తేజస్విని మాట్లాడుతూ విద్యార్థులు చదువులు పట్ల ఒత్తిడి కలిగినప్పుడు తల్లిదండ్రుల దగ్గర నుంచి ఏమైనా కావాలని ఆశించి అది జరిగినప్పుడు నేటి యువత ప్రేమలో విఫలమైనప్పుడు పరీక్షలు రాసేటప్పుడు ఆశించిన ఫలితాలు పొందలేనప్పుడు కోరుకునే ఉద్యోగం రానప్పుడు చెడు వ్యసనాలకు గురైనప్పుడు అనగా మద్యపానం కి గంజాయి కి సిగరెట్లు కాల్చడానికి రకరకాల వ్యసనాలకు బానిసలై ఆ వ్యసనాలను మానడానికి ఇబ్బంది పడే పరిస్థితుల్లో ఆ పరిస్థితులను తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవడానికి నిర్ణయించుకునే వారికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు ఆ సమయంలో మంచి స్నేహితుల దగ్గర ఉపాధ్యాయుల దగ్గర తల్లిదండ్రుల దగ్గర మంచి ఆలోచన తీసుకుని ఆత్మహత్యలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇటువంటి ఎవరైనా మానసిక ఇబ్బందులు పడినవారు ఉంటే వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన టెలిమానాస్ టోల్ ఫ్రీ నెంబర్ లి14416లి నెంబర్ కు కాల్ చేసి ఈ డౌట్స్ ని క్లియర్ చేసుకోవాలని తెలియజేశారు కార్యక్రమంలో కళాశాల సిబ్బంది సోషల్ వర్కర్ జి సత్తిబాబు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వెదురు కుప్పం మండలంలో 4వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష



ప్రజాపాలన న్యూస్ : వెదురుకుప్పం మండలంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు గంగాధర నెల్లూరు నియోజకవర్గం కేంద్రంలో రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ నెల 9వ తేదీన టిడిపి అధినేత చంద్ర బాబు ను వై.సి.పి ప్రభుత్వ అక్రమ అరెస్టు కు నిరసనగా రిలే నిరాహారదీక్షలు జీ.డి.నెల్లూరు నియోజకవర్గ కేంద్రంలో బాబుతో మేము సైతం అంటూ నాల్గవ రోజు నిరసన కార్యక్రమంలో భాగంగా అర్ధనగ్న ప్రదర్శనతో వెదురు కుప్పం మండలం తెలుగు తమ్ముళ్లు హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు కామసాని లోకనాద రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నరసింహా యాదవ్ రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి ఎన్ ముని చంద్రారెడ్డి, మండలక్లస్టర్ కోనేరు చెంగల రాయ రెడ్డి, నాయకులు వెంకటాద్రి నాయుడు, నాయకులు దామోదర్ రెడ్డి, నాయకులు బాలయ్య, నాయకులు ముని కృష్ణా రెడ్డి, నాయకులు వెంకట్ రెడ్డి మరియు నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ధర్నాలో పాల్గొన్నారు.

## ఓజోన్ పొరను దెబ్బతీసే పదార్థాల వాడకాన్నితగ్గించుకోవాలి

### జిల్లా ఆప్కాస్ట్ కో-ఆర్డినేటర్ పవని భానుచంద్రమూర్తి




చీరాల, సెప్టెంబర్ 16, ప్రజాపాలన : ఓజోన్ పొరను దెబ్బ తీసే పదార్థాల వాడకాన్ని, గణనీయంగా తగ్గించుకోవాలని, జిల్లా ఆప్కాస్ట్ కో-ఆర్డినేటర్ పవని భానుచంద్రమూర్తి పిలుపునిచ్చారు. ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కం ట్రోల్ బోర్డ్ ఒంగోలు వారి సౌజన్యంతో, చీరాలలోని పేరాలలో గల ఆంధ్ర రత్న మున్సిపల్ హైస్కూల్లో, ఓజోన్ పరిరక్షణ పై అవగాహన సదస్సు, గొడుగులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా భానుచంద్రమూర్తి మాట్లాడుతూ, రసాయనిక ఎరువుల వాడకాన్ని, పురుగు మందుల వాడకాన్ని గణనీయంగా తగ్గించుకోవాలన్నారు. ప్రత్యామ్నాయంగా, సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలని సూచించారు. రసా యన పురుగు మందులకు బదులు, సేంద్రియ పురుగు మందులను వాడాలని, అలాగే పెట్రోలియం ఉత్పత్తుల వాడకాన్ని తగ్గించుకోవాలని, ప్రయాణాల కోసం ప్రైవేటు వాహనాలను, విచ్చలవిడిగా వాడే బదులు, వీలైనంతగా ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించుకోవాలన్నారు. పెట్రోల్, డీజిల్ వంటి ఇంధనాలతో నడిచే వాహనాల నుండి, వెలువడే పొగ ఓజోన్ పొరను దెబ్బ తీస్తుందన్నారు. ఇళ్లల్లో, కార్యాలయాల్లో, పరిశ్రమల్లో రసాయనాలతో తయారైన, క్లీనింగ్ ఉత్పత్తుల వాడకాన్ని తగ్గించుకోవాలని కోరారు. వీటిలో వినియోగించే రసాయనాలు ఓజోన్ పొరను తీవ్రంగా దెబ్బతీస్తాయని, వీటి బదులు పర్యావరణానికి, చేటు చెయ్యని క్లీనింగ్ ఉత్పత్తులను వాడుకోవాలని కోరారు. ఏసీలు, రిఫ్రిజి రేటర్లలో ఏవైనా లీకేజీలు ఉన్నాయా.., అన్నది తరచూ పరీక్షించాలని, రిఫ్రిజిరేటర్ వెనుకభాగానికి, గాలి తగిలేలా ఉంచడం, ఫ్రీజర్ బాక్స్‌లో తగినంత ఉష్ణోగ్రత ఉండేలా, ఉపయోగంలో లేనప్పుడు ఆఫ్ చేయడం, ఏసీ విషయంలోనూ తగిన చర్యలు తీసుకోవాలని, మొత్తంగా వీటి వాడకం ఎంత తగ్గిస్తే అంత మంచిదన్నారు. మాంట్రియల్ ఒడంబడిక తర్వాత, దానిపై సంతకాలు చేసిన దేశాలు, క్లోరోఫ్లోరో కార్బన్ రసా యనాల వాడుకను, గణనీయంగా తగ్గించుకున్నాయని అయితే, ఈ ఒడంబడికలో ఓజోన్ పొరకు ప్రమాదకరమైన, నైట్రస్ ఆక్సైడ్ ను చేర్చ లేదని చెప్పారు. నైట్రస్ ఆక్సైడ్ వాడుకను కూడా, కట్టడి చేస్తేనే ఓజోన్ పొరను కాపాడుకోగలుగుతామన్నారు.మనుషులు కాలుష్యరహితంగా చేపట్టే ప్రతిపని, ఓజోన్ పరిరక్షణకు చేరువ చేస్తుందన్నారు. అనంతరం వ్యాసరచన,వక్తృత్వ, చిత్రలేఖన పోటీలలో విజేతలుగా నిలిచిన చిన్నా రులకు, బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్ రాజు, ప్రొటెక్ట్ సంస్థ కార్యదర్శి శవనం చంద్రారెడ్డి, శ్రీరామమూర్తి, చంద్ర శేఖర్, సైన్స్ ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## మట్టిగణపతిని పూజించి, పర్యావరణాన్ని పరిరక్షించాలి

**బాపట్ల జిల్లానేషనల్ గ్రీన్ కోర్ కో-ఆర్డినేటర్ పవని భాను చంద్రమూర్తి**



చీరాల, సెప్టెంబర్ 16, ప్రజాపాలన : ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని పూజించి, పర్యావరణాన్ని పరిరక్షించాలని, బాపట్ల జిల్లా నేషనల్ గ్రీన్ కోర్ కో-ఆర్డినేటర్ పవని భానుచంద్రమూర్తి పిలుపునిచ్చారు. కాలుష్య నియంత్రణ మండలి, పాఠశాల ఎకో క్లబ్ ల సంయుక్త ఆధ్వర్యం లో, పేరాల ఆంధ్ర రత్న పురపాలకోన్నత పాఠశాలలో, మట్టి గణపతి విగ్రహాలతో, కలిగే ప్రయోజనాలపై, ప్రజలకు అవగాహన కల్పించేందుకు, శిబిరం నిర్వహించి మాట్లాడారు. ప్రకృతి హితమే పండగల పరమార్థమన్నారు. ఆయా సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు, పాటుపడటం తో పాటు, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతను మరచిపోవద్దన్నారు. వినాయక చవితి ఉత్సవాల్లో, పర్యావరణ హిత గణపతులకు ప్రాధాన్య మిచ్చి, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు అందించాలని సూచించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో, మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేయడం మంచిదని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్ రాజు, తలమల్ల చంద్రశేఖర్, కె.రాజేంద్రప్ర సాద్, వై.గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సంరక్షణ అత్యంత అవసరం

**సెయింట్ ఆన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మొయిద వేణుగోపాలరావు**
**నేచరోపతి మెడికల్ క్యాంప్ కు విశేష స్పందన**



చీరాల, సెప్టెంబర్ 16, ప్రజాపాలన : ఆరోగ్య సంరక్షణ అత్యంత అవసరమని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యపై శ్రద్ధ చూపి, ఉన్నత స్థాయికి ఎదగవచ్చని, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ మొయిద.వేణుగోపాలరావు అన్నారు. కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావుల సంయుక్త ఆధ్వర్యంలో, ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాలరావు పర్యవేక్షణ లో, కళాశాలలో నిర్వహించిన నేచరోపతి మెడికల్ క్యాంప్‌కు, విద్యార్థుల నుండి విశేష స్పందన లభించింది. కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినులకు, పిట్టల వాని పాలెం కేర్ యోగా నేచరోపతి మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో, నిర్వహించిన ఈ మెడికల్ క్యాంప్ ను, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాలరావు ప్రారంభించారు. విద్యార్థినులు ఆరోగ్యపరంగా ఎదుర్కొనే సమస్యలైన, ఓ.సి.డి., అధిక బరువు, నిద్ర లేమి, బిపి, థైరాయిడ్ తదితర వాటి గురించి, ప్రకృతి పరంగా వాటిని ఎలా అధిగమించవచ్చునో, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, విద్యార్థినులకు అవగాహన కల్పించారు. వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, తగు సూచనలు, సలహా లు అందజేశారు.అవసరమైన విద్యార్థులకు యోగాసనాలు నేర్పించారు. కార్యక్రమంలో కేర్ యోగా నేచరోపతి మెడికల్ కాలేజ్ అండ్ హాస్పి టల్ వైద్యులు డాక్టర్ సుమంత్ కుమార్, డాక్టర్ రూప, నాగేశ్వరరావు, టీమ్ సభ్యులు, బి.టెక్ ఫస్ట్ ఇయర్ ఇంచార్జ్ ఎస్.అమర్నాథ్ బాబు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కిట్లను పంపిణీ చేసిన ఇంచార్జ్ బండిరామకృష్ణ




మచిలీపట్నం సెప్టెంబర్ 16 ప్రజాపాలన :జనసేన పార్టీ మచిలీపట్నం శనివారం కార్యాలయంలో పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ చేతుల మీదుగా క్రియాశీలక సభ్యత్వ కిట్లను సభ్యత నమోదు చేసిన వాలంటీర్లకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన సైనికులకు అండగా ఉ ంటారు అని అన్నారు క్రియాశీలక సభ్యత్వ నమోదు తో పాటు ప్రమాద బీమా పథకాన్ని ఏర్పాటు చేశారని దేశంలోనే తొలిగా కార్యకర్తలసంక్షేమం కోసం ప్రమాద బీమా కల్పించి జన సైనికులకు అండగా ఉన్న పార్టీ జనసేన పార్టీ అని బండి రామకృష్ణ తెలిపారు. క్రియాశీలక సభ్యత నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి కిట్లను అందజేసి జనసేన ఆశయ సాధనలో భాగస్వామ్యం కావాలని రామకృష్ణ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు, వైస్ ప్రెసిడెంట్, జిల్లా ఉపాధ్యక్షులు వంపు గడవల చౌదరి, బీరం సుదర్శన్, తోట రాజేష్, కందుల ఫణి, ఈవన మణిబాబు, లక్ష్మణ వేముల చక్రి, జనసేన పార్టీ నాయకులు జన సైనికులు తదితరులు పాల్గొన్నారు

## వైయస్సార్ కాపు నేస్తం పథకం కింద కృష్ణాజిల్లాలో లబ్ధిదారులకు రూ.100.24 కోట్లు

**జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజితా సింగ్ ...**




మచిలీపట్నం సెప్టెంబర్ 16 ప్రజాపాలన :వైయస్సార్ కాపు నేస్తం పథకం కింద ఇప్పటివరకు ఈ నాలుగేళ్లలో మొత్తం 66,825 మంది లబ్ధిదారులకు రూ. 100.24 కోట్లు లబ్ధి చేకూరినట్లు కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ తెలిపారు. శనివారం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు సభలో బటన్ నొక్కి జమ చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాల్గొన్న సభ ప్రత్యక్ష ప్రసారానికి కృష్ణాజిల్లా మచిలీపట్నం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి జిల్లా బీసీ సంక్షేమ, సాధికారిత అధికారి ఏ. శ్రీనివాసరావుతో పాటు పలువురు కాపు నేస్తం లబ్దిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో రాష్ట్రస్థాయిలో వై.ఎస్.ఆర్. కాపునేస్తం పథకం నాలుగో విడత ఆర్థిక, సహాయ పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి లబ్దిదారుల ఖాతాలకు బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రత్యక్ష ప్రసారాన్ని మచిలీపట్నం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పలువురు లబ్ధిదారులు వీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 45 నుంచి 60 ఏళ్లలోపు ఉన్న కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు చెందిన మహిళలకు ప్రభుత్వం ఏటా రూ. 15,000 చొప్పున ఐదేళ్లలో మొత్తం రూ. 75 వేలు ఆర్థిక సాయాన్ని అందచేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అందచేసే సాయంతో ఇప్పటివరకు (నాలుగేళ్లలో) ఈ పథకం ద్వారా మొత్తం రూ. 2,029 కోట్లు ఆర్థిక సాయం అందించినట్లు పేర్కొన్నారు. నాలుగో విడతలో రాష్ట్రంలో అర్హులైన 3,57,844 మంది అక్కచెల్లెమ్మలకు రూ. 536.77 కోట్లు జమ చేస్తున్నామని ఆయన చెప్పారు. అనంతరం 34 కోట్ల 66 లక్షల 50 వేల రూపాయల నమూనా చెక్కును కాపు నేస్తం లబ్ధిదారులకు లాంఛనంగా అందించిన తర్వాత జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ మాట్లాడుతూ, కాపు నేస్తం పథకం తమకు లభించలేదని ఏ ఒక్కరో నిరాశ చెందరాదని,కాపు నేస్తం పథకానికి అర్హత ఉన్న మహిళలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు, బ్యాంక్ ఖాతా వివరాలను వాలంటీర్ల ద్వారా గ్రామ సచివాలయాల్లో సమర్పించితే తప్పక మంజులవుతుందని తెలిపారు. ప్రతి మహిళ ఆర్థిక స్వావలంబన సాధించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వరుసగా నాలుగో సంవత్సరం జిల్లాలో 23,110 మంది కాపు, బలిజ, తెలగ, వంటరి మహిళలకు రూ. 34.67 కోట్లు వై.ఎస్.ఆర్. కాపునేస్తం ఆర్థిక సహాయాన్ని విడుదల చేసిందని జిల్లా జాయింట్ కలెక్టర్ తెలిపారు

## జగ్గంపేటలో చంద్రబాబుకు మద్దతుగా ఎస్సీలు రిలే నిరాహార దీక్షలు

**టిడిపి, జనసేన ప్రభంజనంతో రాష్ట్రం వైఎస్ఆర్సిపి భూస్థాపితం జ్యోతుల నెహ్రూ**




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేట సెప్టెంబర్ 15: జగ్గంపేట నియోజకవర్గంలో చంద్రబాబు అరెస్టు నిరసనగా రోజుకో వినూత్న కార్యక్రమంతో నిరసన తెలియజేస్తున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ శనివారం జగ్గంపేట నియోజకవర్గం లోని 4 మండలాల నుంచి వందలాది మంది ఎస్సీలు జగ్గంపేట చేరుకుని రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ కు పూలమాల వేసి అంజలి ఘటించి దీక్షలో కూర్చున్న ఎస్సీ నాయకులు అందరికీ జ్యోతుల నెహ్రూ పూలమాలు కండువాలు వేసి దీక్షలో కూర్చోబెట్టి రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. రాష్ట్రంలో టిడిపి, జనసేన ప్రభంజనంతో వైసిపి భూస్థాపితం అవుతుందని చంద్రబాబు నాయుడు చరిస్మాకు ఆంధ్ర రాష్ట్రంలో ప్రజలు తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలియజేస్తూ రోజురోజుకీ ప్రజల్లో తెలుగుదేశం పార్టీకి గ్రాఫ్ పెరుగుతున్న నేపథ్యంలో భయంతోనే అక్రమ అరెస్టులు చేస్తున్నాడని దీనికి జగ్గంపేట నియోజకవర్గంలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. ప్రతిరోజు ఏదో కార్యక్రమంతో చంద్రబాబుకు మద్దతు తెలియజేస్తూ ముందుకు వస్తున్న ఐటీ ఉద్యోగులు, వ్యాపారస్తులు, వివిధ రాష్ట్రాల్లోని సెటిలర్స్, విద్యార్థులు జగ్గంపేట నియోజకవర్గం మొన్న మహిళలు, నిన్న బీసీలు, ఈరోజు ఎస్సీలు వందలాదిగా తరలివచ్చి చంద్రబాబుకు మద్దతు చాలా ఆనందదాయకమైన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, జీను మణిబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, కొత్త కొండబాబు, ఆడప భరత్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈది అశోక్, నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుడాల రాంబాబు, నాలుగు మండలాల ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంద్రశేఖర్, పెదపాటి సుధాకర్, మోర్తా చిట్టి బాబు, పురం హరీష్ , నాలుగు మండలాల ఎస్సీ నాయకులు పాల్గొన్నారు.

## నేను అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల అస్తులు దోచ్చుకున్న నాని అనుచరుల చేతిలో ఉన్న 6 ఎకరాలు ఇప్పిస్తాం: మాజీ ఎమ్మెల్యే రావి



గుడివాడ : నేను అధికారంలోకి వచ్చిన వెంటనే మాజీ మంత్రి కొడాలి నాని అనుచరులు ప్రజల నుండి దొచ్చుకున్న 6 ఎకరాల భూమిని ప్రజలకు అందిస్తామాని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసనగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో 4వ రిలే నిరహరదీక్షలో గుడివాడ మండల నాయకులు రిలే నిరహరదీక్షలు చేస్తున్న వారికి పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. ఈ శిభిరాన్ని మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ బుల్లియ్యలు సందర్శంచారు. ఈ అనంతరం రావి వెంటకటేశ్వరరావుతో కలసి కొనకళ్ళు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆక్రమంగా అరెస్టు చేసినందుకు దేశవ్యాప్తాంగా నిరసనలు జరుగుతుందన్నారు. గుడివాడలో బూతుల నాని అక్రమంగా ఇసుక, మట్టి, పేకాట శిభిరాలు ఏర్పాటు చేసి కోట్లు సంపందించారన్నారు. యువతను టార్గెట్ చేసి గంజాయికి బనిసాలుగా మరుస్తున్నరని అవేదన వ్యక్తం చేశారు. అయన అనుచరులు 60 మందికి పైబడి భూమిని కోనుగోలు చేసిన వారి నుండి అక్రమించుకోవడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 6ఏకారలు 60 మందికి అందజేస్తామన్నారు. రానున్న రోజలు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామాని హెచ్చారించారు. ఆక్రమంగా పెట్టిన కేసులనుండి వెంటనే చంద్రబాబు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనతరం రాష్ట్ర పార్టీ ముంద్రించిన బ్రోచర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు సాయిన పుష్పవతి, టిడిపి పట్టణ, రూరల్, నందివాడ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దానేటి సన్యాసిరావు, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు గోవాడ శివా, నాయకులు షయ్యద్ జబీన్, యర్లగడ్డ సుధారాణి, గోర్ల శ్రీలక్ష్మి, మదాల సునీత, తూము పద్మజా,రజనీకాంత్, కర్రే వెంకటగిరి, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుడు వెనిగండ్ల అధ్వర్యంలో 4వ రోజు కోనసాగుతున్న రిలే నిరహార దీక్షలు



గుడివాడ : టిడిపి నాయకుడు వెనిగండ్ల రాము అధ్వర్యంలో శనివారం అయన స్వగృహాం వద్ద 4వ రోజు రిలే నిరహర దీక్షలను నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణ, కొనకళ్ళ బుల్లియ్యలు దీక్షలు చేస్తున్న వారిని సందర్శంచారు. ఈ సందర్బంగా రాముతో కలసి నారాయణ మాట్లాడుతూ దేశవ్యాప్తాంగా చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని నిరసనలు తెలుపుతున్న ఈ ప్రభుత్వనికి ఇంకా బుద్ధి రాలేందన్నారు. ఈ దీక్షలో నాయకలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదల కావలని కోరుతూ రావి అధ్వర్యం మసీద్‌లో ముస్లీంలు ప్రార్ధనలు




గుడివాడ : చంద్రబాబు జైలు నుండి త్వరగా బయటికి రావాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో మసీద్‌లో ముస్లీం నాయకులు ప్రతేక ప్రార్ధనలు చేశారు. శనివారం స్థానిక గుల్జాక్‌చౌక్ మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముస్లీం నాయకలు షేక్ సర్కార్, షయ్యద్ జబీన్, కరీముళ్ళ, షేక్ జానీషరీఫ్, మొబీన్, రఫీ, జునేడ్, మత పెద్దలు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట పట్టణం పోషకాహార మహొత్సవం

జగ్గయ్య పేట పట్టణంలోని 9 10 వార్డుల్లో 6వ సచివాలయం పరిధిలో గల అంగన్వాడి కేంద్రం లోని పోషకాహార మహొత్స వము 16వ రోజు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో భాగం గా పౌష్టికాహార. అవగాహన సదస్సు ను. తెలియజేయడమైనది . సంరక్షణ గురించి గర్భవతులకు కావాల్సిన పోషకాహారం తీసుకొనే పద్ధతిని. ఐ సి డి ఎస్ సూపర్వైజర్ శారద వివరించడమైనది పిల్లలకు బరువు తూచి ఎత్తు తగ్గ బరువు ఉండాలని అని తెలియజేయటం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా కార్యదర్శి షమీమునిషా బేగం ఏ ఎన్ ఎం .మాధవి పోషక ఆహారం గురించి గర్భిణీలకు బాలింతలకు వివరించినారు పిల్లలకు సరైన ఆహారం తీసుకోకపోతే వలన ఎటువంటి లోపాలు వస్తాయో ఎటువంటి వ్యాధులకు వస్తాయో. వివరించినారు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నవారు అంగన్వాడి కార్యకర్తలు ఎస్.సీతామహాలక్ష్మి కే శ్రీదేవి ఆశ వర్కర్స్ టి వెంకటేశ్వరమ్మ ఎస్కే నజ్మా అంగన్వాడి ఆయాలు ఎండి మస్తాన్ బి కే నాగలక్ష్మి కే హైమావతి మరియు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు

## ప్రపంచ శ్రేణి సాంకేతిక వసతులతో ప్రాణదాతగా నిలిచే విధాత హాస్పిటల్

**ఈనెల 17న గవర్నరుచే ప్రారంభం...అందరికీ ఆధునిక వైద్యం అందించడమే లక్ష్యమని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి. చంద్రశేఖర్ వెల్లడి**



విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి: సేవా దృక్పథంతో విశిష్ట వైద్యాన్ని అందించాలనే సంకల్పంతో విధాత హాస్పిటల్ రూపుదిద్దుకుంది. విశేష అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు, ప్రపంచ శ్రేణి సాంకేతిక వసతులతో ప్రాణదాతగా నిలిచే విధాత హాస్పిటల్ ను రాష్ట్ర గవర్నరు ఎస్. అబ్దుల్ నజీర్ ఆదివారం ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం గురించి తెలియజేసేందుకు మొగల్రాజపురంలోని విధాత హాస్పిటల్లో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఆధునిక వైద్య సేవలను అందరికీ అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా విధాత హాస్పిటల్ ను నెలకొల్పామని అన్నారు. లాభాపేక్ష లేకుండా అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందిస్తామని తెలియజేశారు. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతులమీదుగా ఆదివారం నాడు విధాత హాస్పిటల్ ప్రారంభమవుతుందని ప్రకటించారు. గ్యాస్ట్రో, లివర్, ప్యాంక్రియాస్ అడ్వాన్స్డ్ లాపరోస్కోపిక్, బేరియాట్రిక్ సర్జరీలు, జనరల్ మెడిసిన్, అన్ని రకముల జ్వరాలు, షుగర్, బీపీ, పాముకాటు, పాయిజనింగ్ కేసులు, ఆస్తమా, టీబీ, ఊపిరితుత్తులు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, అత్యాధునిక గైనకాలజి ఆపరేషన్లు, లాపరోస్కోపిక్, ట్యూబల్ రీకనలైజేషన్, యాక్సిడెంట్, ట్రామా, ఆర్థోపెడిక్, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జరీలు, మూత్రపిండాల వ్యాధులకు ఆపరేషన్లు, కిడ్నీ స్టోన్స్, సర్జరీలు, అన్ని రకముల యూరాలజి వైద్య సేవలు, న్యూరో, న్యూరో సర్జరీ వైద్య సేవలు, ఎమర్జన్సీ సేవల కోసం ఎనస్తీషియాలజిస్ట్, జనరల్ ఫిజీషియన్ల పర్యవేక్షణలో 24 గంటల ఐసీయు, ఎండోస్కోపి, కొలనోస్కోపి, బ్రాంకోస్కోపి, ఈఆర్సీపీ స్లీప్ స్టడీ, పల్మనరి ఫంక్షన్ టెస్టులు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఆరోగ్యమే మహా భాగ్యమని విశ్వసిస్తూ, అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలను ప్రజలందరికీ చేరువ చేస్తామని డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ కొడాలి వెంకట ఉమాకాంత్, డాక్టర్ కె. యుగంధర్, డాక్టర్ ఎల్. పద్మజ పాల్గొన్నారు.

## ఇంటింటికీ సంక్షేమం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం

**రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు**



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతి పేద కుటుంబానికి మేలు చేకూరిందని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 64 వ డివిజన్ 282 వ వార్డు సచివాలయ పరిధిలో శనివారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ యరగొర్ల తిరుపతమ్మతో కలిసి ఆయన పాల్గొన్నారు. కండ్రికలో విస్తృతంగా పర్యటించి 312 గడపలను సందర్శించారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో సిఫార్సులతో ప్రమేయం లేకుండా, ఎక్కడా అవినీతికి తావులేకుండా తమకు ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందుతున్నాయని మహిళలు, వృద్ధులు ఎమ్మెల్యేకు వివరించారు. గతంలో ఏ ప్రభుత్వం పేదల కోసం ఇన్ని పథకాలను అమలు చేయలేదని సీఎం జగన్ తోనే అది సాధ్యమైందని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన గురించి, అందిస్తున్న పథకాల గురించి ప్రజలు ఎంతో గొప్పగా చెబుతుంటే సంతోషంగా ఉందని మల్లాది విష్ణు అన్నారు. సంక్షేమ పథకాలు అమలు కావడంలో ఎటువంటి జాప్యం జరిగిన తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఏ సంక్షేమ పథకమైనా సెంట్రల్లో వేలాది కుటుంబాలకు లబ్ధి చేకూరుతోందని మల్లాది విష్ణు అన్నారు. నాలుగో విడత కాపు నేస్తం ద్వారా నియోజకవర్గంలో 2,583 మంది కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాల అక్కచెల్లెమ్మలకు రూ. 3 కోట్ల 87 లక్షల 45 వేల లబ్ధి చేకూరినట్లు మల్లాది విష్ణు తెలిపారు.అలాగే రూ. కోటి నిధులతో నిర్మిస్తున్న కాపు కళ్యాణ మండపానికి దివంగత నేత వంగవీటి మోహనరంగా పేరు పెట్టనున్నట్లు మల్లాది విష్ణు తెలిపారు. ఆయన వర్ధంతి (డిసెంబర్ 26) నాటికి కళ్యాణ మండపాన్ని ప్రారంభించుకునేలా పనులు వేగవంతం చేస్తున్నట్లు తెలియజేశారు. పేదల వైద్యంపై ప్రత్యేక శ్రద్ధతో ఐదు కొత్త మెడికల్ కళాశాలలను ఒకే రోజు ప్రారంభించడం ద్వారా ప్రజారోగ్య రంగంలో సరికొత్త అధ్యాయానికి సీఎం జగన్ నాంది పలికారన్నారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికో మెడికల్ కాలేజీ ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకుంటామని 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి నెరవేర్చారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 17 మెడికల్ కాలేజీల నిర్మాణం మొదలు పెట్టి అందులో విజయనగరం, ఏలూరు, రాజమహేంద్రవరం, మచిలీపట్నం, నంద్యాలలోని కాలేజీలను ప్రారంభించుకోవడం శుభపరిణామన్నారు. కార్యక్రమంలో ఈఈ(ఇంజనీరింగ్) శ్రీనివాస్, డీఈ(యూజీడీ %ట% వాటర్ సప్లై) రామకృష్ణ, ఏఎంఓహెచ్ రామకోటేశ్వరరావు, నాయకులు యరగొర్ల శ్రీరాములు, ఇస్మాయిల్, జిల్లెల్ల శివ, పందిరి వాసు, విన్నకోట నాగు, మాతా మహేష్, కొక్కిలిగడ్డ నాని,అగురు త్రినాథ్, పరిమి నాగేశ్వరరావు, వెంకటేశ్వరమ్మ, విమల, తాండవ కోటి, కిరణ్, కృప, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కిన్నెర కాంప్లెక్స్ రోడ్లు గొతులు పూడ్చలని జనసేన నాయకుడు ఆర్‌కె నిరసన



గుడివాడ : స్థానిక కిన్నెర కాంప్లెక్స్ రోడ్డు గొతులు పడి వాహనదారులు ప్రజలు పడుతున్న ఇబ్బందులను మున్సిపల్ అధికారులు వెంటనే పరిష్కరించాలని జనసేన నాయకుడు డా॥ మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) డిమాండ్ చేశారు. శనివారం ఆర్‌కె అధ్వర్యంలో కిన్నెర కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న రోడ్డు వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్బంగా అర్‌కె మాట్లాడుతూ ఎప్పుడు రద్దీగా ఉండే ఈ రోడ్డులో వాహనదారులు, విద్యార్థులు, ఈ రోడ్డులో పడిపోయి అసుప్రతి పాలైయరన్నారు. అనేక మార్లు ఈ విషయమై అధికారులు దృష్టికి తీసుకు వెళ్ళిన పట్టించుకోలేదని అవేదన వ్యక్తం చేశారు. కనీసం ఈ రోడ్డుకు మర్మతులైన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నూనె అయ్యప్ప, కిరణ్, శివ, చరణ్, పాల్గొన్నారు.

## చంద్రబాబుకు మద్దతు తెలిపితే ప్రతిపక్షాలపై దాడులు చేస్తున్నారు

**రాష్ట్ర తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్**




పల్నాడు జిల్లా. నరసరావుపేట . సెప్టెంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి.) దేశంలో ప్రతి ఒక్కరూ రాష్ట్రంలో ప్రతి పార్టీ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుకు మద్దతు తెలుపుతున్నారని వారి అక్రమ అరెస్టుకు నిరసన తెలుపుతున్నారని రాష్ట్ర తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ అన్నారు శనివారం విజయవాడలోని పశ్చిమ నియోజకవర్గం లో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా దీక్షను చేపట్టారు ఈ దీక్షకు జనసైనికులు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా నల్లపాటి రామచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ పేరుతో కోట్ల రూపాయలు దోచుకున్నాడని అవినీతి మచ్చ చంద్రబాబు పై వేసి అరెస్టు చేశారని ఈ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు స్కిల్ డెవలప్మెంట్ స్కీములో ఎంతోమంది విద్యార్థులు ఉచిత ట్రైనింగ్ చేసుకొని లక్షల రూపాయలు ఉద్యోగాలు చేసుకుంటున్నారని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని అసెంబ్లీలో తీర్మానం చేసింది అని తెలిపారు 360 కోట్ల రూపాయలు స్కిల్ డెవలప్మెంట్ దోచుకున్నారని చంద్రబాబును అరెస్టు చేయటం దారుణమని అన్నారు స్కిల్ డెవలప్మెంట్ లో సుమారు రెండు లక్షల నుండి 13 లక్షల మంది విద్యార్థులు ట్రైనింగ్ తీసుకున్నారని వారిలో 80,000 మందికి ఉద్యోగాలు అవకాశాలు కల్పించాలని తెలిపారు చంద్రబాబు ముందుచూపుతో స్కిల్ డెవలప్మెంట్ ను విద్యార్థుల కోసం ఉపయోగించారని అన్నారు 2019 తర్వాత జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబుపై కక్ష కట్టి ఎఫ్ఐఆర్లో నమోదు లేకుండా చంద్రబాబును అరెస్ట్ చేశారని అన్నారు ప్రజలందరూ చంద్రబాబుకు మద్దతు తెలుపుతున్నారని అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు ప్రచారంలో అలాగే యువ గళం లోకేష్ పాదయాత్రలో ప్రజలు ప్రభంజనంలా వచ్చారని వీరిని చూసి వైయస్సార్ ప్రభుత్వం వణుకు పుట్టిందని అన్నారు ఈరోజు పశ్చిమ నియోజకవర్గంలో జరిగిన దీక్షకు నియోజకవర్గ ప్రజలందరూ మద్దతు తెలిపారని అలాగే జనసైనికులు కూడా మద్దతు తెలిపారని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రగిరి కోటలో విగ్రహం చోరీ



తిరుపతి జిల్లా చంద్రగిరి ప్రజాపాలన న్యూస్ : తిరుపతి జిల్లా చంద్రగిరి కోట ఆవరణంలో పురాతన వినాయక స్వామి విగ్రహం చోరీకి గురైంది. దొంగిలించిన విగ్రహం వద్ద మరొక వినాయక స్వామి విగ్రహాన్ని పెట్టి పూజలు చేయడం కలకలం రేపుతోంది. బైపాస్ నుంచి కోటకు వెళ్లే మార్గంలో ఉన్న మండపం వద్ద ఈ ఘటన జరిగింది. కేవలం అర అడుగు మాత్రమే ఉన్న ఈ వినాయక స్వామి విగ్రహం 11వ శతాబ్దం నాటిది కావడం విశేషం. కోట మార్గంలో సోలార్ లైట్లు పనిచేయక పోవడం చోరీకి కారణం.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

ఆదివారం 17, సెప్టెంబరు 2023

# విమోచన తరువాతనే విలీనం, సమైక్యత!

సెప్టెంబర్ 17ను విమోచన దినంగా ప్రకటించాలని, అధికారికంగా ఉత్సవాలను నిర్వహించాలని, విమోచన పోరాటాల చరిత్రను పాఠ్యాంశాలలో ఉంచాలని, రాష్ట్ర భారతీయ జనతా పార్టీ చేపట్టిన ఉద్యమానికి 25 సంవత్సరాలు పూర్తయ్యాయి. 1998 సెప్టెంబర్ 17 నాడు, స్వర్ణోత్సవం జరుపుకుంటున్న సందర్భంలో, నిజాం కాలేజి గ్రౌండ్స్‌లో గొప్ప బహిరంగ సభను ఏర్పాటు చేసి దాదాపు వంద మంది స్వాతంత్ర్య సమరయోధులను, నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధులను ఎల్.కె. అద్వానీ సన్మానించారు. అందులో నారాయణరావు పవార్, వందేమాతరం రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. ఈ అంశం అందరికీ ఆమోదయోగ్యం కావాలని, అన్ని రాజకీయ పార్టీలకు వినతిపత్రాలను అందించడంలో బీజేపీ వెనుకంజ వేయలేదు. సంవత్సరాల తరబడి సెప్టెంబర్ 17 నాడు, అధికారికంగా విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని ఉదయాన్నే కలెక్టర్, పోలీసు కార్యాలయాలతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, తెలంగాణాలోని అన్ని జిల్లాలలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి అరెస్టు అయ్యారు, వందల సంఖ్యలలో కార్యకర్తలు లాఠీ చార్జిలకు గాయాలపాలయ్యారు. ఇది సంవత్సరాల తరబడి కొనసాగింది. అయితే ఆజాదీ కా అమృతోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రం విజయాన్ని సాధించింది. కేంద్ర హోంమంత్రి అధికారికంగా హైదరాబాదులో విమోచన ఉత్సవాన్ని గత సంవత్సరం నిర్వహించారు, ఈ సంవత్సరమూ నిర్వహించబోతున్నారు. రాష్ట్రప్రభుత్వం కూడా ఒకమెట్టు దిగివచ్చి రాష్ట్రవ్యాప్తంగా ఈ ఉత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నారు. అయితే పేరు మాత్రం 'జాతీయ సమైక్యతా దినం' అని పేర్కొంటూ ఉత్తర్వులు జారీ చేసారు. మహారాష్ట్ర, కర్ణాటకలోని హైదరాబాదు సంస్థానంలో వున్న జిల్లాలు మాత్రం విమోచనదినాన్ని ఘనంగా ఎన్నో సంవత్సరాలుగా నిర్వహించుకోవడం విశేషం. విమోచన తరువాతనే విలీనం, జాతీయ సమైక్యతలాంటి పదాలు వస్తాయి. సెప్టెంబర్ 17 నాడే కేంద్ర హోంశాఖా మాత్యులు అధికారికంగా విమోచన దినంలో పాల్గొనడం, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ జాతీయ సమైక్యతా దినంగా ఆ ఉత్సవాలను జరపడంలాంటి వైరుధ్య విధానం అసమంజసం. అసలు ఆపరేషన్ పోలో ఎందుకు జరిగింది? హైదరాబాద్ సంస్థాన ప్రజలను నియంత నిజాం నుంచి, రజాకర్ల పాలన నుంచి విముక్తులను చేయడానికా? లేక, ప్రజలు-నిజాం కలిసి భారతదేశంలో విలీనం కావడానికా? నిజాం ఎందుకు లొంగిపోయాడు?... ఇలాంటి విచిత్ర ప్రశ్నలకు తావిస్తున్నారు ప్రస్తుత రాష్ట్ర పాలకులు. మనకు స్వాతంత్ర్యం వచ్చిన 15 ఆగస్టు 1947 నాడే హైదరాబాదు సంస్థానాన్ని నిజాం భారతదేశంలో విలీనం చేస్తే అసలు సమస్యలే ఉండకపోయేది. ఆనాడు విలీనం కాలేదు కాబట్టే ఆ పదాన్ని ఇప్పుడు ఉపయోగించలేము. నిజాం భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా హైదరాబాదు సంస్థానం స్వతంత్ర దేశం అని, తాను రాజునని ప్రకటించుకొని భారతదేశాన్ని ధిక్కరించడమే గాక, 29 నవంబర్ 1947 నాడు చేసుకున్న స్టాండ్ స్టిల్ ఒప్పందానికి భిన్నంగా భారత కరెన్సీని హైదరాబాదు సంస్థానంలో రద్దు చేయడం, పాకిస్థానుకు 20 కోట్లు ఇస్తామని అంగీకరించడం, భారతదేశానికి వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితిని ఆశ్రయించడం, పాకిస్థాన్ తనను గుర్తించింది కాబట్టి సిడ్నీ కాటన్ అనే ఆయుధాల అక్రమ సరఫరాదారునితో ఒప్పందాలను కుదుర్చుకొని భారతదేశానికి వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావటం వంటి చర్యలకు పాల్పడ్డాడు. అంతేగాక, హైదరాబాదు సంస్థానంలో ఉన్న మెజారిటీ ప్రజలపైన హింసను ప్రజ్వలింపచేసాడు. లక్షలాది రజాకార్ల సైన్యంతో ఖాసిం రజ్వీ నిజాముకు తోడై నరకాన్ని సృష్టించారు. అందుకే సర్దార్ వల్లభాయ్ పటేల్ సెప్టెంబర్ 17 నాడు యుద్ధానికి ముహూర్తం పెట్టారు. హైదరాబాదు సంస్థాన ప్రజలకు విముక్తి లభించింది. మిలిటరీ గవర్నర్ పాలన మొదలైన వెంటనే విలీనం తదితర అంశాల సంబంధించి ఇతర రాష్ట్రాల మాదిరిగా వ్యవహరించేందుకు అవకాశం కలిగించాలని నిజాం ఒక ఆదేశం జారీ చేశాడు. 1949 నవంబర్ 23న భారత రాజ్యాంగ సభ తయారు చేసిన రాజ్యాంగం హైదరాబాదు సంస్థానానికి కూడా వర్తిస్తుందని నిజాం ఒక ఫర్మానా జారీ చేసాడు. ఆ విధంగానే వర్తిస్తుందని ఒకరోజు మొదలు నిర్ణయం తీసుకొని 1950 జనవరి 26న నిజామును రాజ ప్రముఖ్‌గా నియమించారు. విలీన ప్రక్రియ అప్పుడే ముగిసింది అని ఒక వాదన. చరిత్ర పాలకుల చేతిలో మైనపు ముద్ద అవుతుంది, దానితో ఇష్టం వచ్చిన రూపాన్ని తయారు చేస్తారు. అదే చరిత్ర అని ప్రజలకు విశ్వాసాన్ని కలిగిస్తారు. జనం కూడా చరిత్రకారుల భ్రమలో పడిపోతారు. వాస్తవ చరిత్ర చెప్పినా వారు నమ్మరు. కాలానికి కనికరం లేదు, అది దేనికోసం ఆగదు కాబట్టే అవకాశం వచ్చినప్పుడు చరిత్రను సరిదిద్దటానికి ఉద్యమాలు అనివార్యం అవుతాయి. దేశ స్వాతంత్ర్య ఉద్యమం అప్పుడు పుట్టనేపుట్టని బీజేపీ ఎందుకు విమోచన ఉద్యమాన్ని చేపట్టిందని, ఆ హక్కు వారికి లేదని కొందరు వాదిస్తారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు పుట్టనివారికి ఇప్పుడు జెండా వందనం చేసే హక్కు లేదని అనలేము. అందుకే చరిత్రను తిరగరాయడానికి అన్ని హక్కులతో హోంశాఖా మాత్యులు అమిత్ షా సెప్టెంబర్ 17 నాడు సికింద్రాబాదులోని పరేడు గ్రౌండ్స్‌లో అధికారికంగా నిర్వహించబడుతున్న తెలంగాణా విమోచన ఉత్సవంలో పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయబోతున్నారు. ఇప్పుడైనా కొందరి అనుమానాలు నివృత్తి అవుతాయి. నిజాం వ్యతిరేక ఉద్యమాల్లో రాత్రింబవళ్ళు నిరంతరంగా శ్రమించిన ఎంతోమంది అజ్ఞాత వీరులు ఈ సమాజాన్ని రక్షించారు. ఒక ఉదాహరణ వందేమాతరం రామచందర్ రావు. వీరి అసలు పేరు వావిలాల రాంచందర్ రావు. నిజాం వ్యతిరేక పోరాటంలో జైలుకు పోయిన రోజు వందేమాతరం నినాదంతో దద్దరిల్లజేశాడు. క్రూరులైన అధికారులు కొరడా దెబ్బల శిక్షను విదిస్తే ప్రతిదెబ్బకు వందేమాతరం అని నినదించాడు. అప్పటినుండి ఆయన వందేమాతరం రామచందర్ రావుగా పిలవబడుతారని వీరసావర్కర్ మహారాష్ట్రలోని పండరిపూర్‌లో హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. ఆయన రెండుసార్లు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. అతిరథ మహారథులను ఓడించాడు. ఓడినవారి పేర్లు చిరస్థాయిగా చరిత్రలో నిలిచాయి కాని, ఆయన పేరిట ఏ కాలేజి గాని, ప్రాజెక్టు గాని లేదు. నారాయణరావు పవార్ కొందరికే తెలుసు. ఆర్యసమాజ్‌లో పని చేశారు. నిరంకుశ నిజాం పాలనను అంతమొందించడానికి ఆయన పైన జగదీశ్ ఆర్య, గండయ్యలతో కలిసి బాంబు దాడి చేశాడు. అది గురి తప్పింది ఆయనను పట్టుకొని నిజాం పోలీసులు విచక్షణా రహితంగా హింసించి కేసు పెడితే మరణ శిక్ష విధించబడింది. విమోచన తరువాత విడుదల అయ్యాడు. ఒక భగత్ సింగ్ లాంటి వీరుని చరిత్ర పాలకుల నిర్లక్ష్యం వల్ల మటుమాయమయింది. గుండె నుంచి శరీరం వేరుగా ఉండడానికి వీలు లేదని, భారత్ లాంటి శరీరంలో, గుండె లాంటి హైదరాబాదు విలీనం కావాలని నినదించిన ఇమ్రోజ్ పత్రికా సంపాదకుడు షోయబుల్లా ఖాన్‌ను 1948 ఆగస్టు 21 నాడు దారుణంగా హత్యచేశారు రజాకార్లు. టాంకుబండుపైన ఆయన విగ్రహాన్ని ప్రతిష్టించాలని విమోచన ఉద్యమ సందర్భంగా బీజేపీ డిమాండు చేసినా ఎవరికీ పట్టకపోవడం ఎంత దారుణమో ఆజాది కా అమృతోత్సవం సందర్భంగా అందరూ ఆలోచించాలి. పైన పేర్కొన్న ముగ్గురే కాకుండా ఎంతోమంది అజ్ఞాత వీరులు కనుమరుగైపోకుండా చూడాలి.

## పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో

# బి 'సి' రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టాలి

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలైనప్పటికి జనాభాలో 50శాతం వున్న బి 'సి లకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వక పోవడం వల్ల బి 'సి లకు సామాజిక ఆర్థిక రాజకీయ పంపిణీ న్యాయం అందని ద్రాక్షే అయింది. ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంలో ప్రభుత్వాలు పాలకులు బి' సి లకు స్వల్పకాలిక పథకాలు ప్రకటించి ఆశించిన మేరకు నిధులు కేటాయించక ఆశల పల్లకి లోకి తోచి అయోమయ విషవలయంలోకి నెట్టి వేసే సంస్కృతి రాజ్యవేలుతుంది. సంతుష్టీకరణ జిమిక్కులని ప్రదర్శించి మభ్యపెట్టే వాగ్దానాలతో ఓటు బ్యాంకుగా వాడుకునే సంస్కృతి నెలకొన్నది. రాజకీయ పార్టీలు ఎన్నికలప్పుడే బి సి జపం చేస్తూ సార్వత్రిక ఎన్నికల్లో చట్ట సభల్లో పోటీ చేయడానికి టిక్కెట్లు కేటాయింపులో బి'సిల పట్ల వివక్ష పాటించడం వల్ల ఎం 'బి 'సి లు కులవృత్తి దారులు చట్ట సభల్లో ప్రవేశించలేదు. ఎన్నికల సమయంలో పాలక పార్టీలు ప్రతిపక్ష పార్టీలు బి'సి సాధికారితపై ఇచ్చిన మాటలు నీటి మూటలైనాయి. సార్వత్రిక ఎన్నికల్లో లోకసభ అసెంబ్లీ అభ్యర్థులుగా బి'సిలకు టికెట్లు నిరాకరించడం పాలక పార్టీ ప్రతి పక్ష పార్టీల రాజకీయ విధానమైంది. గెలుపు గుర్రాల పేరున జాతీయ ప్రాంతీయ ఉప ప్రాంతీయ పార్టీలు ధనస్వాములకు స్కాం వీరులకుమాఫియా డాన్ లకు రియల్ వ్యాపారులకు పెట్టుబడి దారులకు వ్యాపార వాణిజ్య వేత్తలకు కార్పొరేట్ వేత్తలకు నేరచరితులకుటికెట్ల కెటాయింపులో పోటీ పడటం వల్ల రాజకీయ రంగం అవినీతి మయమైంది .రాజకీయాల్లో బి 'సి లు అంటరాని వారుగ పరిగణించే ధోరణులు ప్రభలడం పట్ల సామాజిక ఆర్థికవేత్తలు వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాను.

ఎన్నికల్లో విజయం సాధించటానికి ధన ప్రభావం అగ్రవర్ణ కుల ప్రభావంగీటు రాయికావడం గమనార్హం. దేశ జనాభాలో 10 శాతాని కంటె తక్కువ వున్న అగ్రకులాల వారు చట్టసభల్లో ప్రవేశించి రాజ్యాధికారం చెలాయిస్తున్నారు. జనాభాలో దాదాపు 56 శాతం వున్న బి 'సిలు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారు. కనీస వసతులు లేక దారిద్ర్య రేఖ కింద జీవిస్తున్నారు విద్య వైద్య సౌకర్యాలు అవస్థాపన సౌకర్యాలు అందుబాటులో లేక పేదరికం నిరుద్యోగం నిరక్షరాస్యత అల్ప పౌష్టికాహారం అనారోగ్యం సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నారు.

**ప్రజాస్వామ్యం సమాన వాటా**

ప్రజాస్వామ్య దేశంలో అన్ని కులాల వారికి వారి జనాభా నిష్పత్తి ప్రకారం ప్రజాస్వామిక ప్రాతినిధ్య వాటా కల్పించాలి. దేశంలో స్వేచ్ఛా సమానత్వం సౌభ్రాతృత్వం సమాన అవకాశాలు అందరికీ కలిపించినప్పుడే సామాజిక న్యాయం సామాజిక సమానత్వం సమైక్యత సమగ్రత ఆర్థిక సమానత్వం సౌభ్రాతృత్వం శాంతి నెలకొంటుంది. లికేంద్ర ప్రభుత్వ గణాంకాలు ' 'బి' సి ల ప్రాతినిధ్యంలి దేశములో బి'సి లకు రాజ్యాంగబద్ధమైన హక్కులు రాజకీయ హక్కులు భద్రత రక్షణ కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం ఇటీవల సేకరించిన గణాంకాల ప్రకారం 75 ఏళ్ల స్వాతంత్ర భారత్ లో రాజకీయ రంగములో బి'సి ల ప్రాతినిధ్యం14 శాతం దాట లేదని వెల్లడించింది. కేంద్రమంత్రి వర్గంలోరాష్ట్ర మంత్రివర్గంలో లోక సభ రాజ్యసభ రాష్ట్ర అసెంబ్లీలో కౌన్సిల్ ల్లో బి' సి ల ప్రాతినిధ్యం పై జరిగిన సర్వేలో ఆసక్తి కరమైన అంశాలు వెళ్ళడైనాయి. దేశ జనాభాలో 56 శాతం వున్న బి'సి లకు రాజకీయ రంగంలో ప్రాతినిధ్యం 14 శాతం మించక పోవటం వల్ల బి' సిల సంక్షేమం అభివృద్ధి ఆశించిన మేరకు జరుగలేదు. 75 యేళ్ల ప్రజాస్వామ్య గణతంత్ర భారత్ లో రాజ్యాంగ లక్ష్యాలైన సామాజిక ఆర్థిక రాజకీయ పంపిణీ న్యాయం బి 'సిలకు జరుగలేదు. ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్స్ ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు అన్ని రంగాల్లో బి సి లకు అన్యాయం జరిగడం శోచనీయంబి 'సి'లు అన్నిరంగాల్లో నిర్లక్ష్యంలి రాజ్యాంగంలో చట్ట సభలకు ఎసీ' ఎస్టీ లకు సీట్ల రిజర్వేషన్స్ ప్రవేశ పెట్టి దేశ జనాభాలో 56 శాతం వున్న బిసి లకు చట్టసభల్లో సీట్ల రెర్స్వేషన్స్ ప్రవేశ పెట్టక అణిచివేశారు. దేశంలో ఉద్యోగ రంగములో బి 'సి ల వాటా 9 శాతం పారిశ్రామిక రంగములో బి 'సి ల వాటా 1 శాతం మాత్రమే వుంది. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల్లో బి 'సి ల వాటా 5 శాతం దాటలేదు.


**పీడిత కులాల సంక్షేమం**

ప్రపంచంలో అనేక దేశాల ప్రభుత్వాలు పీడిత 'తాడిత 'దళిత ఉపేక్షిత 'వర్గాలను సామాజిక ఆర్థిక రాజకీయ 'వైద్య :విద్య రంగాలలో సమగ్ర వికాసం కోసం కృషి చేస్తూ వుంటే మన దేశంలో పీడిత కులాలను అణిచివేయాలని చూడడం రాజ్యాధికారానికి దూరంగా ఉంచడం వల్ల రాజ్యాంగ లక్ష్యాలైన అందరికీ విధ్య అందరికీ వైద్యం అందరికీ ఉపాధి అనేది అందని ద్రాక్షగా మారింది. బి'సి సాధికారిత అధ్యయన కమిటీలి కేంద్ర ప్రభుత్వం 75 ఏళ్ల స్వాతంత్ర కాలములో దేశ జనాభాలో 56 శాతం వున్న బి' సి ల సామాజిక ఆర్థిక రాజకీయ. విధ్య వైద్య రంగాలలో శాస్త్ర సాంకేతిక వ్యాపార వాణిజ్య ఉద్యోగ రంగాల్లో సాధించిన ప్రగతి పురోగతి మీద అన్ని రంగాలలో బి 'సి లు ఎదుర్కొంటున్న సమస్యల మీద బి 'సిల అభివృద్ధి సంక్షేమం కొరకు అమలైన చట్టాల ఫలితాల పట్ల సామాజిక వేత్తలు ఆర్థిక వేత్తలు పాలనావేత్తలు న్యాయ నిపుణులతో అధ్యయన కమిటీ వేసి బి 'సి ల సాధికారిత .పట్ల సమగ్ర అధ్యయనం చేయాలి .బి 'సి ల జనాభా గణన కులాల వారిగా జనాభా గణన చేసి కులాల వారిగా పథకాలు రూపొందించాలి బి 'సి లకు సబ్ ప్లాన్ అమలు చెయ్యాలి . బీ' సీ ల జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్లో నిధులు కేటాయించాలి. లోకసభ రాజ్య సభ రాష్ట్ర అసెంబ్లీలో కౌన్సిల్ ల్లో బి' సి లకు సీట్లు రిజర్వ్.చేస్తూ పార్లమెంట్లో బిల్లు ప్రవేశ పెట్టాలి. 75 ఏళ్ల లో చట్టసభ ల్లోకి ప్రవేశించని కులాలకు రాజకీయ ప్రాతినిధ్యం కలిపించాలి. జనాభా లో బి.సి ల వాటా ఎంతో రాజ్యాధికారంలోఅంతే వాటా ఇవ్వాలి. బి 'సి లకురాజ్యాంగం ప్రాథమిక హక్కులు రాజకీయ హక్కులు ఎన్నిక విధానంరిజర్వేషన్స్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఏర్పాటు కేంద్ర రాష్ట్ర ఉమ్మడి జాబితా స్థానిక సంస్థల పరిపాలన విధానాల మీద నిపుణులచేతశిక్షణా తరగతులు నిర్వహించిరాజ్యాంగం పట్ల అవగాహన చైతన్యం కలిగించాలి. కేంద్ర ప్రభుత్వం జనాభాలో 56 శాతం వున్న బి'సి' లకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు ప్రవేశ పెట్టాలి .56 శాతం జనాభా వున్న బి 'సి:లకు చట్ట సభల్లో ప్రాతినిధ్యం కలిపించటానికి రాజ్యాంగాన్ని సవరించాలి. పార్లమెంట్లో బీ' సీ బిల్లు ప్రవేశ పెట్టి బి సి ల రాజ్యాధికార సాధనకు ఉపక్రమించాలి. బిసి ల అభివృద్ధే దేశాభివృద్ధి దిశగా ప్రభుత్వం కార్యాచరణతో సంక్షేమ భారత్ నిర్మాణానికి సమాయాత్తం కావాలని ఆశిద్దాం.

**నేదునూరి కనకయ్య**

# ఇండియా పేరు మార్పు ఎందుకో !

సెప్టెంబరు 18 నుంచి ఐదు రోజులు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు జరిగే విషయం తెలిసిందే. అయితే సెప్టెంబరు 18 అనేది యాదృచ్ఛికం. కాదు. 1949లో సరిగ్గా అదేరోజు రాజ్యాంగ సభ సుదీర్ఘ చర్చ తర్వాత మన దేశం పేరును 'ఇండియా అనగా భారత్' అని రాజ్యాంగం లోని మొదటి అధికరణాన్ని ఆమోదించింది. ఇండియా, అనగా భారత్ రాష్ట్రాల సముదాయం అని చెబుతుంది రాజ్యాంగం లోని మొదటి అధికరణం. సెప్టెంబరు 18న పార్లమెంటును సమావేశపరచటం అంటే 75 ఏళ్ల అనంతరం సరిగ్గా అదేరోజు రాజ్యాంగసభ నిర్ణయాన్ని తిరగరాయాలనేది బిజెపి వ్యూహంగా కనిపిస్తుంది. 'బిజెపి ప్రభుత్వం చెప్పేది ఒకటి. చేసేది మరొకటి' అని అందరికీ తెలుసు. ఒక దేశం ఒక ఎన్నిక, అదే జమిలి ఎన్నికలు నినాదం కొన్నాళ్ళు తెర మరుగై మళ్లీ హఠాత్తుగా తెర మీదకి తేవటం వెనుక ఒక వ్యూహం వున్నట్లు తెలుస్తుంది. ప్రజల దృష్టిని జమిలి ఎన్నికల అంశం మీదకి మరల్చి, ఆ అంశం మీద అందరూ తర్జనభర్జన పడుతుండగా, పెద్దగా చర్చలేకుండా దేశం పేరు ఇండియా బదులు భారత్‌గా మార్చాలనేది ప్రభుత్వ ఉద్దేశంగా కనిపిస్తుంది. అందుకే ఈ ప్రక్రియకి సెప్టెంబర్ 18ని ఎంచుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఆరోజు మొదలవటం వెనుక ఆంతర్యం అదే అనిపిస్తుంది. అయితే, దీనికి అసలు కారణం ప్రతిపక్ష కూటమికి ఇండియా అనే శబ్దం వచ్చే విధమైన పేరు పెట్టటమే అయినా అది పైకి అనకుండా ఇండియా అనే పేరు వలసవాదుల వారసత్వానికి చిహ్నంగా వుందని చెబుతున్నారు ప్రభుత్వ పెద్దలు. ఇది సహేతుకమైన వాదన కాదు. క్రీస్తు పూర్వం గ్రీకు చరిత్రకారుడు మెగస్తనీసు రాసిన ఇండికా గ్రంథం ఇండియా అనే పేరుకు తొలి ఆధారాల్లో ఒకటి. అంటే ఎన్నో వేల సంవత్సరాల నుంచి ఐరోపాకు మన దేశం ఇండియా అనే తెలుసు. ఇండియా అనేది ఇంగ్లీషు పాలకులు ఇచ్చిన పేరు కాదు. ఇంగ్లీషు వారు మన నేలమీద అడుగు పెట్టక మునుపే వాస్కోడగామా ఇండియాకి సముద్ర మార్గం కోసం బయలుదేరాడు. అంతకు మునుపు కొలంబస్ కూడా అదే పనిమీద బయల్దేరి అమెరికాను కనుగొన్నాడు. వారికి ఇది భారతదేశం అని అస్సలు తెలియదు. అయితే, పేరు మార్పేనా పార్లమెంటు ప్రత్యేక సమావేశాల ఎజెండా అనేది చెప్పలేం. ఇప్పటికీ ప్రభుత్వం పార్లమెంటు ప్రత్యేక సమావేశాలకి ఎజెండాను వెల్లడించలేదు. పార్లమెంటును సమావేశపర్చటంలో ప్రభుత్వం అసలు ఉద్దేశం దేశం పేరు ఇండియా బదులు భారత్‌గా మార్చటమనే వార్తలు వినిపిస్తున్నాయి. జి-20 నేతలకు రాష్ట్రపతి ఇచ్చే విందుకు ముద్రించిన ఆహ్వానంలో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా కాకుండా ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని వుండటం, జి-20 సమావేశంలో మన ప్రధాన మంత్రి కూర్చున్నచోట నేమ్‌ప్లేట్ మీద ఇండియా అని కాకుండా భారత్ అని వుండటాన్ని బట్టి...బహుశా అది నిజమే అయి వుండవచ్చు. దేశం పేరు మార్పు అనేది ఆషామాషీ విషయం కాదు. దేశం పేరు మార్చే ముందు దేశ ప్రజలను అడగరా? పాలకుల ఇష్టాయిష్టాలకే పరిమితమా? కేవలం పార్లమెంటు ఆమోదం పొందితే సరిపోతుందా? అదీ సార్వత్రిక ఎన్నికలు ఆరు నెలల లోపు వుండగా? దేశం పేరు మారితే అధికారపూర్వక పేర్లలో ఇండియా వున్న చోటల్లా దానిస్థానంలో భారత్ ను చేర్చాల్సి వుంటుంది. దేశం పేరు ఇండియా అయినప్పుడు, మనం ఇండియన్స్‌గా చెబుతాము ప్రపంచానికి. దేశం పేరు భారత్ అయితే ప్రజల నేషనాలిటీ ఏమి వుండాలి? మన దేశంలోనే వివిధ భాషల్లో పలు విధాలుగా అంటారు. తెలుగులో మనం భారతీయులం అనుకుంటాం. మరి తమిళంలో, మళయాళంలో, కన్నడంలో ఎలా అంటారు? ఇహ దేశం బయట ఏమని చెప్పాలి? భారత్ అనే దేశం పేరుతో పాటు మన నేషనాలిటీకి కూడా ఒక కామన్ పదాన్ని కనిపెట్టాలి. 'భారత్ కా ఆద్మీ' లేక భారత్‌వాలా అంటే సరిపోతుందా? అది ఏ భాషాపదమై వుండాలి? హిందీ మాటైతే సరిపోతుందా? ఇంగ్లీషు లాగ హిందీ కామన్ భాష అన్న స్టేటస్‌కి ఇంకా ఎదగలేదు. మరి తమిళులు హిందీ మాటను ఒప్పుకుంటారా ? అనేక క్లిష్టమైన అంశాలు ఇమిడి వున్నాయి దేశం పేరు మార్పులో. రూ.వేల కోట్ల ధనం ఖర్చు చెయ్యాలి ఈ ప్రక్రియ పూర్తి చెయ్యటానికి.




పైగా ఇందుకు దీర్ఘకాలం పడుతుంది. ఇప్పుడున్న పేరుతో ఎంతో గౌరవ ప్రపత్తులు సంపాయించుకున్న సంస్థలు, కొత్త పేరుతో అదే గౌరవ ప్రపత్తులు తిరిగి పొందాలంటే ఎన్నో ఏళ్లు శ్రమించాల్సి వుంటుంది. శ్రమించినా తిరిగి అదే గౌరవం పొందగలరన్న భరోసా ఏదీ లేదు. ఇది ఒక మతిలేని ఆలోచనగా కనిపిస్తుంది దేశ ప్రజలకు. కానీ, ఇది ఎవరి ఆలోచన? రావణాసురుడికి పది తలలు వున్నట్లు, సంఘ్‌పరివార్‌కి గూడా అనేక తలలు వున్నాయి: ఆర్.యస్.యస్, బిజెపి, మోడీ అమిత్ ద్వయం, విశ్వ హిందూ పరిషత్, బజరంగ్‌దళ్, సాధువుల సమ్మేళనం, సన్యాసుల మఠం, అదానీ అంబానీ ద్వయం... గట్రాగట్రా అన్నీ సంఘ్ పరివార్ తలలే. ఏ తలలోంచి ఏ 'సనాతన ధర్మపు' ఆలోచన ఉద్భవించునో ఎవరు చెప్పగలరు? దేశం పేరు భారత్‌గా మార్చినదే తడవుగా సంఘ్ పరివార్ 'భారత్ మాతాకీ జై' అని అరుస్తూ ఇదే దేశభక్తికి నిదర్శనం అనే ప్రమాదం పొంచివుంది. దేశభక్తిని మతపరమైన కోణంలో చూడటంలోని ఔన్నత్యాన్ని అందరూ ప్రశ్నించాలి. అనేక మత విశ్వాసాల ప్రజలు సహజీవనం చేస్తున్న ఈ భూమిని హిందూ మతవాదుల కోణంలోనే చూడడం లౌకికవాదానికి విఘాతమేకాక భిన్నత్వంలో ఏకత్వం అనే సిద్ధాంతాన్నే పెను ప్రమాదంలోకి నెట్టే అపాయాన్ని కొట్టిపారవేయలేం. పరిపాలనకు ప్రాతిపదిక సనాతన ధర్మమా లేక ఆధునిక భావజాలమా అనేది దేశ ప్రజలే తేల్చవలసిన సమయం ఇది. దేశం పేరు మార్పు అనేది చిన్న విషయం కాదు. కానీ, పార్లమెంటు ఆమోదం పొందకుండానే కొత్త పేరు వాడటం, అదీ అంతర్జాతీయ వేదికల మీద, అంటే ప్రజాస్వామ్య విలువలు రాజ్యాంగ సంప్రదాయాల పట్ల మన పాలకులకు ఏమాత్రం గౌరవం వుందో తెలుపుతుంది. కీలకమైన అంశాల మీద దేశ ప్రజలు ఆలోచించి అవగాహన చేసుకోవటానికి తగినంత సమయం ఇవ్వకుండా వడివడిగా హడావుడిగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవటం మోడీ ప్రభుత్వ పనితీరు. నోట్ల రద్దు, లాక్‌డౌన్, ఆర్టికల్ 370 రద్దు ఇందుకు మచ్చుతునకలు. నేడు దేశం అనేక రంగాల్లో ఎన్నో క్లిష్టమైన సమస్యలను ఎదుర్కొంటున్న తరుణంలో వాటిని వదిలి దేశం పేరు మార్చటమేంటి? మార్చాల్సింది దేశం పేరునా, దేశ ప్రజల తలరాతనా? ఇదంతా పరిపాలనా వైఫల్యాల నుంచి ప్రజల దష్టి మరల్చడానికేమో అనే సందేహమూ కలుగుతుంది. ప్రభుత్వాలు రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా వ్యవహరిస్తే ఆ ధోరణిని కట్టడి చెయ్యటానికి న్యాయ వ్యవస్థ సిద్ధంగా లేకపోవటం, మీడియా స్వతంత్రంగా వ్యవహరించ లేకపోవటం, మేధావులు అభద్రతా వాతావరణంలో అచేతనంగా వుండటం కారణాలు. ఎన్నికలు ప్రజలకున్న ఒక ఆయుధం. ఈ ఆయుధం ప్రజాస్వామ్యం బలపడేందుకు దోహదపడాలి. మంచి జరుగుతుందని ఆశిద్దాం.

## గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



వీరులపాడు సెప్టెంబర్ 16 ప్రజా పాలన ప్రతినిధి మం డలంలోని జుజ్జూరు గ్రామంలో గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం శాసన సభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు ప్రతి గడ పకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ ప థకాల బుక్ లెట్ లను ప్రజలకు అందజేశారుఈసం దర్భం గా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయ స్ జ గన్ మోహన్ రెడ్డి పారదర్శక పాలన అందించడంతో పాటు నిరుపేదల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేం దుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు .దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేనన్ని సంక్షేమ పథకాల ను ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రవేశపె ట్టారని చె ప్పారు. పథకాల అమల్లో పక్షపాత వైఖరి చూ పకుం డా అన్ని వర్గాలకు అర్హతే ప్రామాణికంగా అందిస్తు న్నారన్నారు. ముఖ్యంగా ప్రజల కష్టాలు తెలిసిన వ్య క్తి ముఖ్యమంత్రిగా ఉంటే పాలన ఎలా ఉంటుందో రా ష్ట్ర ప్రజల ప్రత్యక్షంగా చూస్తున్నారని చెప్పారు.ఈ కా ర్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వై యస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సి బ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు

## చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద 4వ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్ష...



తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, సెప్టెంబర్ 16 (ప్రజాపాలన న్యూస్): తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ ఆయన ఆయురారోగ్యాలతో క్షేమంగా, త్వరగా బెయిలు పై బయటకు రావాలని చంద్రగిరి నియోజకవర్గంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని చేపట్టినటువంటి రిలే నిరాహార దీక్ష, చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద 4వ రోజు కొనసాగింది. రిలే నిరాహార దిక్షలో టిడిపి రామచంద్రాపురం మండల నాయకులు, కార్యకర్తలు దీక్షా శిబిరానికి భారీగా చేరుకుని శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సంఘీభావ నినాదాలతో హోరెత్తించారు.

## మట్టి విగ్రహాలను పూజించండి



ఏర్పేడు ప్రజా పాలన న్యూస్ :మట్టి విగ్రహాలను పూజించండి వే ఫౌండేషన్ డైరెక్టర్ పైడి అంకయ్య. పాత విరాపురం గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థిని ,విద్యార్థులందరూ మట్టి విగ్రహాలను చాలా నైపుణ్యంతో కూడిన కలను, నైపుణ్యాన్ని ప్రదర్శించారు. విద్యార్థులందరూ పర్యావరణాన్ని విషపూరితము కాకుండా మట్టి విగ్రహాలను పూజించమని మీ తల్లిదండ్రులకు తెలియజేయాలని, పర్యావరణాన్ని పరిరక్షించడం కొరకు భవిష్యత్తులో పర్యావరణం కలుషితం కాకూడదని మట్టి విగ్రహాలను విద్యార్థుల చేత తయారు చేయించి ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులందరూ పాల్గొన్నారు.

## గడపగడపకు గొడవలే ప్రశ్నిస్తే పోలీసు కేసులే? నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ థామస్

చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గం (ప్రజాపాలన) విదేశీ పర్యటనలకు వెళ్లి ఏం సాధించావు అనీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి ని తెలుగుదేశం పార్టీ జీడీ నెల్లూరు నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ థామస్ ప్రశ్నించారు.తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్ట్ చేసి జైలుకు తరలించడాన్ని ఖండిస్తూ గంగాధర నెల్లూరు మండల కేంద్రంలో డాక్టర్ థామస్, నియోజకవర్గ మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మరియు కార్వేటినగరం మండల నాయకులు ఆధ్వర్యంలో రెండోరోజు రిలే నిరాహార దీక్ష సంతకాలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో డాక్టర్ థామస్ మాట్లాడుతూ గడపగడపకు కార్యక్రమంలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి గొడవలు సృష్టించడం సమస్యలను ప్రశ్నిస్తే కేసులు పెట్టడమే కదా సాధించింది నీవు గడప గడప పర్యటన కు వస్తే చెప్పులు లేకుండా విద్యార్థులను మండుటెండల్లో గంటల కొద్దీ నిలబెట్టడం దారుణం అన్నారు. విదేశాలకెళ్ళి రాష్ట్రానికి ఏదైనా కంపెనీలు తెచ్చావా, ఏం సాధించావని పువ్వులు చల్లించుకుని తిరుగుతున్నావని డిప్యూటీ సీఎం పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆరు నెలలు ఓపిక పట్టు నువ్వు మీ నాయకుడు ఎక్కడ ఉంటారో ప్రజలే నిర్ణయిస్తారనీ, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. ఈ రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలుపుతూ జనసేన పార్టీ జీడీ నెల్లూరు నియోజకవర్గ బాధ్యులు పొన్న యుగంధర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు స్వామిదాస్, చంగల్రాయ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, రైతు అధ్యక్షులు నాగేశ్వరరాజు, మాజీ ఎంపీపీ జనార్దన్ రాజు, నియోజకవర్గ ఎస్ సి సెల్ అధ్యక్షులు గుండయ్య, చిత్తూరు జిల్లా పార్లమెంటు బాధ్యులు పాములచిన స్వామి మహిళా శక్తి నాయకురాలు అరుణ, రవి యాదవ్, దాము, సందాని, తిరుమల నాథ్, ఈశ్వర్, దామోదరం, సిద్దయ్య శెట్టి, మహిళ శక్తులు తెలుగు తమ్ముళ్లు భారీ ఎత్తున హాజరయ్యారు.

## మలేరియాను కనుగొన్న శాస్త్రవేత్త సర్ రోనాల్డ్ రాస్ సేవలు చిరస్మరణీయం



డోన్ ప్రజపాలన ప్రతినిధి :డోన్ పట్టణంలో ప్రభుత్వ వైద్యశాల నందు సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ ఎస్. మహమ్మద్ హనీఫ్ అధ్యక్షతన మలేరియాను కనుగొన్న శాస్త్రవేత్త సర్ రోనాల్డ్ రాస్ గారి వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ డిఆర్ కె. రెడ్డి, డాక్టర్ శశి కుమార్, డాక్టర్ జార్జ్, డాక్టర్ భవాని, డాక్టర్ సాహెల్ , స్టాఫ్ నర్సు ఉషాదేవి, గీతదేవి, ఇంద్రజ, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డోన్ ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ ఎస్. మహమ్మద్ హనీఫ్, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని డోన్ ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ ఎస్. మహమ్మద్ హనీఫ్, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారులి సర్ రోనాల్డ్ రాస్ 13 మే, 1857 జన్మించారు. ఈయన వైద్యుడు, శాస్త్రవేత్త. ఇతనికి మలేరియా పారసైట్ జీవితచక్రానికి చెందిన పరిశోధనకు గాను 1902లో వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతి ప్రధానం చేయబడింది. 1897 లో ఒక దోమ యొక్క జీర్ణశయాంతర ప్రేగులలో మలేరియా పరాన్నజీవిని ఆయన కనుగొన్నప్పుడు మలేరియా దోమల ద్వారా వ్యాపిస్తుందని ఋజువు చేసింది. ఈ వ్యాధిని ఎదుర్కునే పద్ధతికి పునాది వేసింది. అతను బహుముఖ ప్రజ్ఞాశాలి. భారతీయ వైద్య సేవలో 25 సంవత్సరాలు పనిచేశాడు. తన సేవలోనే అతను సంచలనాత్మక వైద్య ఆవిష్కరణ చేశాడు. సర్ రోనాల్డ్ రాస్ 16 సెప్టెంబర్, 1932 స్వర్గస్తులైనారు. ఇలాంటి మహానుభావులను ఎల్లవేళల స్మరించుకుంటు వారి అడుగుజాడలలో నడవాలని డోన్ ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ ఎస్. మహమ్మద్ హనీఫ్, సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు. అలాగే ప్రజలు ఆరోగ్యం పై జాగ్రత్తగా ఉండాలని, చేతులు శుభ్రంగా కడుక్కోవాలని , తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు ముక్కు,నోటికి చేతిరుమాలు అడ్డం పెట్టుకోవాలని ,నీళ్ళు శరీరాని తగ్గట్టుగా త్రాగాలని, ముఖ్యంగా పిల్లలు జంక్ ఫుడ్ తినరాదని, తగిన సమయం నిద్రపోవాలని, బహిరంగ ప్రదేశాలలో ఉమ్మి వేయకూడదని, జ్వరం వచ్చిందంటే ప్రభుత్వ వైద్యశాలలో వైద్యనిపుణులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని డోన్ ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ ఎస్. మహమ్మద్ హనీఫ్, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు

## రజకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తులను అరెస్టు చేయాలి:కారంపుడి మండలం రజక సంఘం డిమాండ్



కారంపూడి.. సెప్టెంబర్16.. .ప్రజాపాలన... ప్రతినిధి :పట్టణంలోని రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. రజకులను కించపరుస్తూ వ్యాఖ్యలు చేసిన మహిళపై చర్యలు తీసుకోవాలని రజక సంఘం నాయకులు డిమాండ్ చేశారు.వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రజక సామాజిక వర్గాన్ని చెందిన మమ్మల్ని ఒక చానల్లో బెంగళూరులో జరిగిన ధర్నాలో రజకులను కించపరుస్తూ ఒక మహిళ "చాకలి" అనే పదజాలంతో ఉదాహరిస్తూ "చాకలి లాంటి వెధవలు" అనే అనుచత వ్యాఖ్యలు చేసి ఆ వ్యాఖ్యలు చేసిన దాన్ని ఒక ప్రముఖ ఛానల్లో పదేపదే చిత్రీకరిస్తూ చూపించడం వలన మా ఆత్మగౌరవం దెబ్బతీసే విధంగా ఉందని వారు అన్నారు. జీవో నెంబర్ 38 ప్రకారం చాకలి అనే పదాన్ని నిషేధిస్తూ ఆ పదం వాడితే శిక్షకు అర్హులు అవుతారని ప్రభుత్వం వారు పేర్కొన్నారని అనీ ఆ మహిళని మరియు ప్రచారం చేసిన ఛానల్ వారి మీద చర్యలు తీసుకోవాలని మాకు న్యాయం చేస్తారని మరోసారి ఇలాంటి పదాలను వాడకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని కారంపూడి ఎస్సై రామాంజనేయులకు రజక సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## చంద్రబాబుకు దేశమంతా మద్దతు ఇస్తున్నారు

### వైసీపీ ప్రభుత్వంపై మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మండిపాటు నరసరావుపేటలో బీసీ సెల్ ఆధ్వర్యంలో నాలుగవ రోజు టీడీపీ నిరాహారదీక్షలు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. సెప్టెంబర్ 16( ప్రజా పాలన ప్రతినిధి.) : టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకి వ్యతిరేకంగా దీక్షలు లో పాల్గొన్న మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, నరసరావుపేట టిడిపి ఇంచార్జి డాక్టర్ చదలవాడ అరవింద బాబు.పల్నాటి పులి కోడెల వర్ధంతి సందర్భంగా కోడెల చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మహేశ్వరావు మాట్లాడుతూ చంద్రబాబుని కలవాలని ఆయన భార్య పర్మిషన్ అడిగితే ఇవ్వరా, నాలుగు రోజుల నుంచి నా ఇంటి వద్ద పోలీసులు ఉంటున్నారు.వైసీపీ ప్రభుత్వంలో ఇప్పుడు పనిచేస్తున్న అధికారులు అందరూ రేపు మా ప్రభుత్వంలో పనిచేయాలి అని గుర్తుంచుకోవాలని అన్నారు.పల్నాడులో కోడెల శివప్రసాదరావు స్ఫూర్తి మనందరిలో కూడా ఉండాలి, చంద్రబాబుకి దేశవ్యాప్తంగా మద్దతు వస్తుందిచివరికి మహిళలపై కూడా వైసీపీ ప్రభుత్వం కేసులు పెడుతున్నారని అన్నారు. మీరు తీసిన గోతిలో మిమ్మల్ని కప్పిపెడతాం.ఫైబర్ నెట్లో ఈటీవీ,%ఖఎఅ%, టీవీ5 చానల్స్ ఇచ్చే దమ్ము మీకుందా , పొద్దున లేస్తే నీ పిచ్చి సాక్షిని మాకు చూపెడతావా అని అన్నారు.డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ వైసీపీ నేతలకు సిగ్గు ఎగ్గూ అనేది లేకుండా పోయింద ని , రాష్ట్రానికి పట్టిన శని అతి త్వరలోనే పోతుంది.జగన్ రెడ్డిని అరెస్టు చేసిన సందర్భంలో కుటుంబ సభ్యులే గొడవ చేశారు తప్ప సామాన్య ప్రజలు అసహ్యించుకున్నారు కానీ నేడు మా అధినేత అరెస్టుతో యావత్ దేశంలోనే కాక వివిధ దేశాల్లోని తెలుగువారు వివిధ వర్గాల ప్రజలు ఆందోళన చేసే పరిస్థితి ఉందని రానున్న రోజుల్లో ప్రజలు ఓటుతో జగన్ రెడ్డి కి ప్రభుత్వానికి సమాధానం చెప్తారని తెలియజేశారు అనంతరం దీక్ష శిబిరంలో కూర్చున్న బీసీ సెల్ నాయకులకు దీక్ష విరమింప చేసిన దేవినేని ఉమామహేశ్వరరావు , డాక్టర్ చదలవాడ అరవింద బాబు .,ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ పరిశీలకులు మనవ మోహన్ కృష్ణ , రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు , రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వర్లు , కొల్లి బ్రహ్మయ్య , రాష్ట్ర కార్యదర్శి సింహాద్రి యాదవ్ , రాష్ట్ర బీసీ సెల్ నాయకులు గుర్రపుశాల రామకృష్ణ, రాష్ట్ర రైతు నాయకులు కడియం కోటి సుబ్బారావు ,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బీసీ సెల్ నాయకులు, దీక్షకు మద్దతుగా తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## మారణాయుధాలతో పొడిచి గాయపరిచి హత్య చేసేందుకు ప్రయత్నం



బాపట్ల జిల్లా ప్రజపాలన 16: కర్లపాలెం మండలం పేరలి పంచాయతీ మల్లెలవారిపాలెంకు చెందిన మిక్కిలి మధును చింతాయపాలెంకి చెందిన కొంతమంది కులం పేరుతో దూషించి గడ్డపార, మారణాయుధాలతో పొడిచి గాయపరిచి హత్య చేసేందుకు ప్రయత్నించారని బాధితుడు మధు తెలిపారు. బాపట్ల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న మధును అంటరానితన నిర్మూలన పోరాట సమితి వ్యవస్థాపకులు డాక్టర్ జి చార్వాక, యువ పారిశ్రామికవేత్త ఆర్మీ విజయ్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కాగిత కోటేశ్వరరావు మధుర పరామర్శించారు. మధుపై మారణాయుధాలతో దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని నిర్లక్ష్యం వహిస్తే బలమైన గొంతుతో ప్రశ్నించేందుకు సిద్ధంగా ఉన్నామని డాక్టర్ చార్వాక తెలిపారు.

## డాక్టర్ కోడెల కి నివాళి

### తెలుగుదేశం పార్టీ డాక్టర్స్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 16 (ప్రజా పలన ప్రతినిధి.): పల్నాటి పులి, నవ్యాంధ్ర తొలి శాసన సభాపతి, అభివృద్ధి ప్రదాత, పెద్దాయన డాక్టర్ కోడెల శివప్రసాదరావు నాలుగో వర్ధంతి సందర్భంగా కమ్మ హాస్టల్లో కోడెల విగ్రహానికి పూలమాలవేసి, నివాళులర్పిస్తున్న తెలుగుదేశం పార్టీ డాక్టర్స్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య, డాక్టర్ ఎనిగండ్ల మధుసూదన్ రావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేములపల్లి వెంకట నరసయ్య, నరసరావుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కడియాల రమేష్, గడ్డం పురుషోత్తం రాజా, వాసిరెడ్డి రవి, పులుకూరి జగ్గయ్య, లింగా వెంకటేశ్వర్లు,ఇన్నమూరి శ్రీనివాసరావు, కేఎల్ రావు, కొలికొండ కొండలు, నాగిరెడ్డి, రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వాహణ కార్యదర్శి పొనుగోటి శ్రీనివాసరావు, పూదోట సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్లో నీటి వసతులు కల్పించడంలో విఫలమైన అధికారులు నాయకుల




నందికొట్కూరు ప్రజాపాలన ప్రతినిధి :నందికొట్కూరు మండలం లక్ష్మాపురం గ్రామంలోని డా''బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో నీటీ కష్టాలు తీర్చడంలో అధికారులు నాయకులు విఫలమైయ్యారని సిపిఐ యంయల్ ఆర్ ఐ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ ఆరోపించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ స్కూల్ హాస్టల్ కళాశాలలో నాడునేడు పనులతో అన్ని వసతులు కల్పిస్తూ ఉన్నామని డప్పు కొట్టుకుంటున్న అధికారులకు నాయకులకు మాహస్టల్లో అన్ని వున్న నీటి వసతి సరిగా లేదని యం యల్ ఏ యం పి లకూ విన్నవించుకున్న చెవిటి వాడిముందు శంఖం వూదిన చందంగా తయారైనారని వారు ఆరోపించారు నీటి వసతులు లేక విద్యార్థినులు పడుతున్న కష్టాలు అంతాఇంతా కాదన్నారు ఇకనైనా అధికారులకు నాయకులకు చిత్తశుద్ధి వుంటే సమస్యలను పరిష్కరించాలని పై నాయకులు డిమాండ్ చేశారు లేని పక్షంలో విద్యార్థినులతో కలిసి సంబంధించిన కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు

## 17 వ రోజు కొనసాగుతున్న ఎస్సై అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు



కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి :పోలీసు నియామక పక్రియలో భాగంగా రాయలసీమ జోన్ కు సంబంధించి ఎస్సై ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు ఏపీ యస్ పి 2 వ బెటాలియన్ లో 17 వ రోజు దేహదారుఢ్య పరీక్షలు కొనసాగుతున్నాయి .ఈ దేహదారుఢ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు రేంజ్ డిఐజి శ్రీ ఎస్. సెంథిల్ కుమార్ ఐపియస్ గారు , కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ జి. కృష్ణకాంత్ ఐపియస్ గారు, సెబ్ అడిషనల్ ఎస్పీ శ్రీ కృష్ణ కాంత్ పటేల్ ఐపియస్ గారు పర్యవేక్షిస్తున్నారు.ఈ రోజు 800 మంది అభ్యర్దులకు గాను ఇప్పటివరకు 810 మంది అభ్యర్థులు హజరయ్యారు.వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత బయోమెట్రిక్, ఎత్తు, ఛాతి వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు. అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహిస్తున్నారు.

## రాష్టస్థాయి రెజ్లింగ్ పొలం హై స్కూల్ విద్యార్థులు



ఏర్పేడు ప్రజా పాలన న్యూస్. ఏర్పేడు మండలం పలం హైస్కూల్లో అండర్ 17 రాష్ట్రస్థాయి రెజ్లింగ్ విభాగంలో బి అరవింద్ కుమార్, మోహన్, మోహన్ చారి విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది వడమాల పేటలో జరిగిన అండర్ 14 విభాగంలో మోహనా చారి, చెంగా రెడ్డి, మోహన్ రెడ్డి ఎంపిక వడమాల పేట హై స్కూల్లో ఎంపిక కావడంజరిగింది. ఈ సందర్భంగా పల్లం స్కూల్ ప్రధానోపాధ్యాయులు టి .ఆనంద్ మాట్లాడుతూరాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కావడం చాలా ఆనందం ను వ్యక్తం చేశారు. ఈ క్రీడలలో విద్యార్థులందరూ రాష్ట్ర స్థాయి నుంచి భారతదేశం స్థాయికి వెళ్లాలని వారిని ప్రోత్సహించడం జరిగింది .

# ప్రకృతి వ్యవసాయ విధానంలో రైతులు పంటలను పండించాలి

## జిల్లా వనరుల కేంద్రం అధికారి రామాంజనేయులు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి.) :రసాయనాలు విచ్చల విడిగా వాడటం వలన భూమి సార్వంతం కోల్పోయి పంట దిగుబడులు తగ్గుతున్నాయని జిల్లా వనరుల కేంద్ర అధికారి రామాంజనేయులు అన్నారు. శనివారం బెల్లంకొండ మండలంలోని నాగిరెడ్డిపాలెం రైతు భరోసా కేంద్రం నందు సర్ప్ మరియు రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ సాగు విధానంపై రైతులకుఅవగాహన సదస్సు పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే అమల కుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లంకొండ మండల అధ్యక్షులు చన్నప రెడ్డి పద్మ వెంకటేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రీజనల్ కోఆర్డినేటర్ వెంకట్రావు మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా గ్రామాల్లోని గ్రూపుల సభ్యులతో మీటింగ్ ఏర్పాటు చేసి అజెండా ప్రకృతి వ్యవసాయ విధానాల గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయవలసిన బాధ్యత సిబ్బందిపై ఉందని ఆమె తెలిపారు. ప్రస్తుత కాల పరిస్థితుల ప్రకారం రసాయనాలు లేకుండా సహజ సిద్ధమైన ఆవు పేడ, మూత్రం, పలు రకాల ఆకులతో తయారు చేసినటువంటి నీమాస్త్రం ,బ్రహ్మాస్త్రం ,అగ్నిస్త్రం, కషాయాలు పంటలపై పిచికారీ చేసి ఆరోగ్యకరమైన ఉత్పత్తులను మరియు రైతులు అధిక లాభాలు పొందాలని సూచనలు ఇచ్చారు. అనంతరం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే.అమలకుమారి మాట్లాడుతూ ఇంటి పరిసరాల ప్రాంతంలో ఖాళీగా ఉన్న రెండు లేదా మూడు సెంట్లు భూమిలో సూర్య మండలం మోడల్ విధానంలో పలు రకాలైన ఆకుకూరలు, పండ్లు, దుంపజాతి, తీగ జాతి, కూరగాయలను ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించడం వలన ఆరోగ్యకరమైన ఉత్పత్తులను పొందవచ్చని అదేవిధంగా ఒక నెలకు 3000 రూపాయలు ఆదాయం కూడా పొందవచ్చు అని తెలిపారు. పల్నాడు జిల్లా అడిషనల్ డిపిఎమ్ ప్రేమ్ రాజు మాట్లాడుతూ గ్రామ సమైక్య, మండల సమైక్య ద్వారా బెల్లంకొండ మండలంలో అన్ని గ్రామాల్లో పూర్తిగా ప్రకృతి వ్యవసాయం సాగు చేసేందుకు మనమందరం కృషి చేయాలని ప్రపంచానికి ఆరోగ్యకరమైన ఉత్పత్తులను అందించటమే లక్ష్యమే ప్రకృతి వ్యవసాయ నినాదామని ఆయన తెలిపారు. అనంతరం గ్రామంలోని తేలూరి చంద్రారెడ్డి ఒక ఎకరం ప్రతి పంటలో పంట వేసి ముందుగా 30 రకాల విత్తనాలను భూమిలో చల్లి 45 రోజుల తర్వాత భూమిలో కలయదున్నటం జరిగిందని, అదేవిధంగా ప్రధాన పంట ప్రతి తో పాటు ఆరు సాలుకుఒక సాలు కంది బ్రోడర్ కాపుగా జొన్న మొక్కజొన్న సజ్జ బెండ విత్తనాలను బీజామృతంతో విత్తన శుద్ధి చేసి నాటడం జరిగింది. అదేవిధంగా ప్రతి పంటలో మధ్యలో ఆకుకూరలు, పెసర, దుంప పంటలు చిరుధాన్యాలు నూనె గింజలు తీగజాతి కూరగాయలు వేయటం వలన భూమి కావలసిన సూక్ష్మష్టాలు వృద్ధి చెంది భూమిలో జీవవైవిద్యం పెరిగి ప్రధాన పంటలు ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా మిరప పంటలో కూడా రక్షక పంటలుగా జొన్న మొక్కజొన్న, సజ్జ, మిరప పంటలో అంతర పంటలుగా ఉల్లి, క్యారెట్, బీట్ రూటు ఆకుకూరలు, ముల్లంగి వేయాలని , అదేవిధంగా గులాబి రంగు పురుగు నివారణకు రైతులు ముందుగా వేప గింజల కషాయాన్ని స్ప్రే చేయాలని రైతులకు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం గ్రామంలోని రైతులతో ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించినటువంటి పంటలకు రసాయన పంటలకు మధ్య తేడాని రైతుల వారి అనుభవాన్ని అడిగి తెలుసుకున్నారు. బెల్లంకొండ ఎంపీపీ చన్నపరెడ్డి పద్మా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రకృతి వ్యవసాయానికి ఎంతో ప్రాధాన్యం కల్పిస్తున్నారని, రైతులందరూ రసాయనాలు వాడకుండా సేంద్రియ పద్ధతుల్లో పంటలను సాగు చేయాలని వారు తెలియపరిచారు. మండలం వ్యవసాయ అధికారి ఓ కృష్ణయ్య మాట్లాడుతూ మండలంలోని రైతు భరోసా కేంద్రాల్లో ఈ నెల 24వ తేదీ వరకు ఈ క్రాఫ్ట్ బుకింగ్ చేయడం జరుగుతుందని ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు వివరాలను %వాూూ% లకు అందజేయాలని తెలియజేశారు. అదేవిధంగా గ్రామాల్లోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రకులు ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటిస్తున్నట్లు ఇంటి పంట పొలాల్లో ఎప్పటికప్పుడు పరిశీలించి పంటకు సంబంధించిన కషాయాలను రైతులు చేత పిచికారి చేయించే విధంగా అందరూ పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిటి ఏపిఎం శివకుమార్, ఎఫ్ ఎఫ్ పి ఓ, సిసి, నాగమల్లేశ్వరి, సతీషు, ఎన్ ఎఫ్ ఏ సంధ్య, భవాని రాజ్,మండల పాయింట్ పర్సన్ అనంతలక్ష్మి, నందిరాజుపాలెం సొసైటీ ప్రెసిడెంట్ భద్రయ్య,సర్పంచ్ బద్దూరి శ్రీలక్ష్మి, గంగిరెడ్డి ప్రతాపరెడ్డి. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష" క్యాంపెయిన్ ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ సెప్టెంబర్ 16 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణంలోని పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచే సిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపెయిన్ ర్యాలీని శా సనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రా వు ప్రారంభించి, అంగన్వాడి కార్యకర్తలు- ఆరోగ్యశ్రీ కార్యకర్తలు- మున్సిపల్ సిబ్బంది- వైద్యారోగ్య సి బ్బం దితో కలిసి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహిం చారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో ప్రతి ఇంటిని, ప్రతి కుటుంబాన్ని, ప్రతి వ్యక్తిని ఆరో గ్యపరంగా- సురక్షితంగా ఉంచే కార్యక్రమం జగనన్న ఆరోగ్య సురక్ష అని తెలిపారు. ప్రతి ఇంటిని జల్లెడ ప ట్టి ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకోవడంతో పా టు వాటిని పరిష్కరించే గొప్ప బాధ్యతను ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం స్వీకరి స్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ పథకం కిం ద ఉచితంగా వైద్యం పొందడంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. క్యా న్సర్, కిడ్నీ వ్యాధులు లాంటి దీర్ఘకాలిక జబ్బుల బా ధితులను గుర్తించటం, రెగ్యులర్ గా చెకప్ చేయడం, డాక్టర్లు ఎప్పటికప్పుడు పరిశీలించటం, మందులు అందించడం, అవసరమైతే ఆస్పత్రులకు పంపడం లాంటి జాగ్రత్తలతో అనారోగ్య బాధితులను పూర్తిగా చేయి పట్టుకొని నడిపించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టినట్లు పేర్కొన్నారుఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాస్, వైస్ చైర్మన్, పట్టణ పార్టీ అధ్యక్షులు, కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకు లు పాల్గొన్నారు


## చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా కొనసాగుతున్న నిరాహార దీక్ష



జగ్గయ్యపేట సెప్టెంబర్ 16 ప్రజాపాలన ప్రతినిధి తె లుగుదేశం పార్టీ జాతీయ నాయకులు మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడును సిఐడి అరెస్టు నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు మిన్నంటాయి అదే క్రమంలో పట్టణంలో శ్రీరామ్ రాజగోపాల్ తాత య్య ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరసన దీక్షలు శ నివారం మండల తెలుగుదేశం పా ర్టీ అధ్యక్షులు చిం తల సీతారామయ్య ఆధ్వర్యంలో మండలంలో వివిధ గ్రామాల తెలుగుదేశం నాయకు లు నిరాహార దీక్ష చే పట్టారుఈ దీక్ష శిబిరాన్ని స్థానిక తెదేపా నేతలతో క లి సి సందర్శించి దీక్షలో కూర్చున్న తెలుగు యువత నా యకులకు కండువాలు కప్పి దీ క్షను, ప్రారంభించి, సం ఘీభావం తెలిపిన తెలుగు నా డు అంగన్వాడి సాధి కార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత , ని యోజకవర్గ సమన్వయ క మిటీ సభ్యులు శ్రీరామ్ చి న్నబాబు ఈ కార్యక్రమంలో శ్రీరామ్ సాయి ప్రసాద్, ముల్లంగి రామకృష్ణారెడ్డి, కొ ఠారు సత్యనారాయణ ప్రసాద్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, మారేపల్లి జోసె ఫ్,బొందిలి బాలాజీ సిం ధు, గుంజ నరసయ్య, జిల్లేప ల్లి రాంబాబు,ఎల్లోజి త దితరులు పాల్గొన్నారు

## సమయం సందర్భాన్ని బట్టి అంశాలను ఎంచుకుని రాయడం కాలమిస్టులకు ప్రధాన లక్షణం

**సీనియర్ జర్నలిస్ట్ డా. నాగసూరి వేణు గోపాల్**




విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి సెప్టెంబర్16: " కాలమ్" అంటే, పలు సామాజిక అంశాలపై రచనా వ్యాసాంగంలో ప్రముఖులు గా గుర్తింపు పొందిన వ్యక్తులు 'ప్రత్యేక శీర్షిక' తో పత్రికల్లో ప్రచురిస్తే ప్రత్యేక వ్యాసమని, ఈ పదానికి "నియత శీర్షిక" అనేది తెలుగు పదమని సీనియర్ జర్నలిస్ట్ డా. నాగసూరి వేణు గోపాల్ పేర్కొన్నారు. సి. ఆర్. మీడియా అకాడమీ ఆధ్వర్యం లో ఆన్ లైన్ శిక్షణా తరగతుల్లో భాగంగా జర్నలిజం డిప్లమో విద్యార్థులు, వర్కింగ్ జర్నలిస్టులను ఉద్దేశించి ఆయన "కాలమ్స్" కథ-కమామీషు అంశం పై శనివారం ప్రత్యేక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమయం సందర్భాన్ని బట్టి అంశాలను ఎంచుకుని రాయడం కాలమిస్టు లకు ప్రధాన లక్షణమని, కాలమిస్టుల పేరు ప్రతిష్టలను బట్టి ఆయా పత్రికల సంపాదకుల కంటే ఎక్కువ గుర్తింపు పొందేవారని ఆయన తెలిపారు. పత్రికల్లో కాలమిస్టులు చేసే పనిని ఛానెళ్ల లో "ఎనలిస్టు" లు చేస్తారని ఆయన తెలిపారు. కాలమిస్టులుగా రాణించాలనుకునే వారికి విషయ పరిజ్ఞానం చాలా అవసరమని, పాఠకుల అభిరుచికి తగిన రీతిలో విషయాన్ని అర్థమయ్యే రీతిలో రాయగలిగిన నైపుణ్యం(శైలి) కలిగి వుండాలని ఆయన తెలిపారు. అవసరమైన సందర్భాల్లో అతి తక్కువ వ్యవధిలోనే,అవసరమైన అంశం పై అప్పటికప్పుడు రాసి పత్రికలకు అందచేయాలని ఆయన అన్నారు. వివిధ పత్రికల సంపాదకీయ విభాగాలతో మంచి పరిచయాలు కలిగి వుండాలని ఆయన సూచించారు.పత్రికలు తమకు అనుకూలమైన వర్గానికి అనుబంధమైపోయిన ప్రస్తుత పరిస్థితుల్లో వ్యంగ్య, హాస్య రచనలకు కాలం చెల్లిపోయిందన్నారు. గొల్లపూడి మారుతీ రావు, కె. ఎన్. వై. పతంజలి వంటి లబ్దప్రతిష్ఠులైన కాలమిస్టులు దశాబ్దాలకాలం వ్యంగ్య, హాస్య రచనలతో పత్రికల్లో 'కాలమ్' లు నిర్వహించిన సంగతిని పాఠకులు మరచిపోలేరన్నారు. అప్పటి ఎమర్జెన్సీ కాలం లో కుష్వంత్ సింగ్ కాలమిస్ట్ గా వ్రాసిన వ్యాసాలు ప్రసిద్ధి పొందిన సంగతిని ఆయన గుర్తు చేశారు. ఎడిటోరియల్ పేజీలు ప్రవేశించిన అనంతరం "కాలమ్" లకు ప్రత్యామ్నాయం గా మారిన నేపథ్యాయం లో కూడా కాలమిస్టుల ప్రాధాన్యత తగ్గలేదని ఆయన అన్నారు. ఒక్కో సందర్భంలో కాలమిస్టుల వ్యాసాలు చదివేందుకు ప్రత్యేకం గా పాఠకులు పత్రికలు కొనుగోలు చేసేవారని ఆయన తెలిపారు.ఆన్ లైన్ శిక్షణా తరగతులకు అధ్యక్షత వహించిన సి. ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు మాట్లాడుతూ తాము కూడా గతంలో కొన్ని పత్రికల్లో కాలమిస్టు గా రచనలు చేశామన్నారు. ప్రస్తుతం ప్రతి రోజు సాక్షి పత్రిక, ఛానెల్ కు రాస్తూ జర్నలిస్టు గా తమ ఉనికిని చాటుకుంటూ ఉంటామన్నారు. కోర్సు డైరెక్టర్ ఎల్.వి. కె. రెడ్డి వక్త ను పరిచయం చేశారు. కంటెంట్ ఎడిటర్ కె. శరత్ సమన్వయ కర్త గా వ్యవహరించారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి ఒక్కరికి ఆరోగ్యం: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను




జగ్గయ్యపేట సెప్టెంబర్ 16 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణం,లోతొాగ్రగుంటపాలెం డాక్టర్ వైఎస్ఆర్ పట్టణ ప్రా థమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వ ర్యంలో చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మాన్ని రాష్ట్ర ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే,టిటిడి పాలక మండలి సభ్యులు సామినేని ఉదయభాను ప్రారం భించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై ద్య పరీక్షలు సీనియర్ వైద్యుల సంప్రదింపులు ఉచి తంగా మందుల పంపిణీతో పాటు ప్రతి పౌరుడు ఇం టి వద్దనే నాణ్యమైన వైద్య సేవలు పొందాలని ము ఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంకల్పం అన్నా రు.జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంలో సిబ్బంది ఇంటింటికీ వెళ్లి,ప్రజల ఆరోగ్య సమస్యలు, అవసరా లు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తారనిఅన్నారు .డా క్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం సేవలను కూడా వి వరిస్తారని అవసరుమైన వారు ఈ పథకం కింద ఉ చిత వైద్య సేవలను ఏ విధంగా పొందాలో తెలియుజేుస్తారు అని అన్నారుఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చై ర్మ న్ తుమ్మల ప్రభాకర్, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ కొమ్మి నేని రవిశంకర్, రాష్ట్ర సీనియర్ నాయకులు వేల్పుల రవికుమార్,పెనుగంచిప్రోలు సర్పంచ్ వేల్పుల పద్మకు మారి,మండల యూత్ అధ్యక్షులు బజార్ సాయి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు గుంటుపల్లి వాసు, పేనుగంచిప్రోలు మండల మహిళా సమైక్య అధ్యక్షు రాలు కాకాని పద్మ,పట్టణ ఆరోగ్య కేంద్రం డాక్టర్స్, సి బ్బంది తదితరులు పాల్గొన్నారు

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 100రోజులు పని కల్పిస్తాం



ఏర్పేడు ప్రజా పాలన న్యూస్. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 100రోజులు పని కల్పిస్తాం. కొత్త వీరాపురం గ్రామంలోని ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న ఉపాధి హామీ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి.వి శ్రీనివాస్ ప్రసాద్. ప్రతి కుటుంబానికి 100 రోజులు పని కల్పిస్తామని ప్రతి కుటుంబంలోని వ్యక్తులందరూ జాబ్ కార్డును కలిగి ఉండాలని, జాబ్ కార్డు ద్వారా ప్రతి కుటుంబానికి 100 రోజులు పనిని కల్పిస్తామని ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలియజేశారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రతి రైతు మరియు చిన్న ,సన్నకారు రైతులు తమ భూమిలో పండ్ల చెట్లను, పూలతాట్ల పెంపకం ను, నేరేడు జామ, నిమ్మ చెట్లు పెంచుకునే ఎడల వారికి ప్రభుత్వం ద్వారా తగిన లోన్లను మరియు పండ్ల తోటలను పెంచడానికి అయ్యే ఖర్చును లోన్ సదుపాయం కల్పిస్తారు. సోప్ పీట్లను ఇంటి ఆవరణంలో నిర్మించడం వలన ఇంటిలోని వేస్ట్ వాటర్ ను, భూగర్భ జలాలను అందులో సేవ్ చేయగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాలు కుమార్ ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీలందరూ పాల్గొన్నారు.

## చదువుతోనే మంచి భవిష్యత్ ప్రభుత్వ విప్ సామి నేని ఉదయభాను



జగ్గయ్యపేట సెప్టెంబర్ 16 ప్రజాపాలన ప్రతినిధి వా గ్దేవి జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే సెలబ్రే షన్స్ వేడుకలలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వవి ప్, ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి స భ్యులు సామి నేని ఉదయభాను పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తు న్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాల ని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసి వాగ్దేవి కళాశాల నందు అన్ని గ్రూపులలో రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు సాధించిన విద్యార్థులు షేక్ షహనా,నామ అఖిల,బాలు త్రివేణి,సుప్రియలను ప్ర భుత్వవిప్ సామినేని ఉదయభాను అభినందించా రు.సామినేని విమలభాను ఫౌండేషన్ ద్వారా రాష్ట్ర స్థాయిలో మంచిర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహం కింద ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల నగదును అందజేశారుఈ కార్యక్రమంలో కె డి సి సి బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరునాగేశ్వరరా వు,మున్సి పల్ వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, కన్నమాల శా మ్యూల్, కళాశాల ప్రిన్సిపల్ సురేష్, తదితరులు పా ల్గొన్నారు.

## మట్టి విగ్రహాలు పూజించాలి: పర్యావరణాన్ని కాపాడాలి పత్రిక సోదరులు ఓ ఎస్ జీ ఫౌండేషన్



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 16:పర్యావరణ పరిరక్షణ దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించుకొని పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఆనందపురం సిఐ రామచంద్రరావు పేర్కొన్నారు. శనివారం గంభీరం ఆర్టీవో కార్యాలయం ఎదురుగా జాతీయ రహదారి పక్కన ఓ ఎస్ జి ఫౌండేషన్, న్యూ లైఫ్ సెంటర్ ఆనందపురం పత్రికా సోదరులు, ఫోటో వీడియో గ్రాఫర్ మధురవాడ అసోసియేషన్ శ్రీ సాయి తేజ ఎంటర్ప్రైజెస్ శ్రీ సాయి రామ్ టిఫిన్ సెంటర్ శ్రీ సాయి శ్రీనివాస్ పి వి సి డోర్స్ ఆధ్వర్యంలో ఉచితంగా500 మట్టి విగ్రహాలు పంపిణి కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గంభీరం పంచాయతీ ప్రెసిడెంట్ వానపల్లి ముత్యాలరావు సిఐ రామచంద్రరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరూ బాధ్యత తీసుకోవాలన్నారుస్వచ్ఛంద సంస్థలు, మంచి వ్యక్తులు వీటిపై చొరవ తీసుకొని ప్రజలకు అవగాహన పెంచాలన్నారుఈ కార్యక్రమంలో ఓ ఎస్ జి ఫౌండేషన్ ప్రతినిధి దళాయి శివ ,సురేషు,గోవింద్,దినేష్, చందు పత్రిక సోదరులు డి విజయ్ కుమార్, ఆర్ నాగరాజు బి జగన్నాధ రావు తదితరులు పాల్గొన్నారు.

# జాహ్నవి మృతిపై అమెరికా పోలీసుల అహంకారం సరైనది కాదు

### జాహ్నవి మృతికి సంతాపం తెలియజేస్తూ క్రొవ్వుతులతో ర్యాలీ

### పి.డి.ఎస్.యు జిల్లా కోశాధికారి సోమశేఖర్,బి.డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ రమేష్




ఆదోని ప్రజాపాలన ప్రతినిధి : జాహ్నవి మృతిపై అమెరికా పోలీసుల అహంకారం సరైనది కాదని పి.డి.ఎస్.యు జిల్లా కోశాధికారి సోమశేఖర్, బి.డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ రమేష్ అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక తిక్కస్వామి దర్గా ఐ.ఎఫ్.టి.యు కార్యాలయం నుండి ఎమ్మిగనూరు టర్నింగ్ వరకు జాహ్నవి మృతిపై సంతాపం తెలియజేస్తూ క్రొవ్వుతుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా కోశాధికారి సోమశేఖర్, బి.డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోని కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన 23 సంత్సరాల కందుల జాహ్నవి సౌత్ లేక్లోని నార్త్ స్టర్స్ యూనివర్సిటీలో ఎంఎస్ చదువుతోంది. ఈ ఏడాది జనవరి 27న థామస్ స్ట్రీస్లోని డెక్సెటర్ అవెన్యూ నార్త్ సమీపంలో జాహ్నవి రోడ్డుపై నడుస్తుం డగా కెమిస్ డేవ్ అనే సీటెల్కు చెందిన పోలీసు అధికారి అడెక్టర్ తేలికగా తీసిపారేశాడు. నడుపుతున్న కారు వేగంగా వచ్చి ఆమెను ఢీకొంది. ఈ ప్రమాదం భో జాహ్నవి తీవ్రగాయాలతో అక్కడికక్కడే చనిపోయిందన్నారు. ఈ క్రమంలో జాహ్నవి మృతిపై సియాటెల్ పోలీసు అధికారులు గిల్డ్ వైస్ ప్రెసిడెంట్ డేనియల్ అడెరెర్ కారు నడుపుతూ చేసిన సంభాషణకు సంబంధించిన వీడియో ఒకటి తాజాగా వెలుగు బిచూసిందని తెలిపారు. గిల్డ్ అధ్యక్షుడు మైక్ సోలన్తో ఫోన్లో ఆడెరర్ మాట్లాడుతూ జాహ్నవి విలువ చాలా తక్కువ అంటూ ఆమె ప్రాణానికి విలువే లేదంటూ ఎగతాళిగా వ్యాఖ్యానించి నట్టు సమాచారం. ఆమె చనిపోయి నంటూ బిగ్గరగా నవ్వడమే కాకు ండా ఇదంతా మామూలే అంటూ భారతీయ విద్యార్థిని మరణాన్ని చాలా1,000 డాలర్లు చాలు ఆమెకు 26 ఏళ్లు. ఆమెకు విలువ చాలా తక్కువ అంటూ ఆదెర్ చేసిన వ్యాఖ్యలు భారతీయ విద్యార్థిని పట్ల ఒక అమెరికన్ పోలీసుకు ఉన్న చిన్న చూపు దేవిజం).. ఈ వీడియో ద్వారా అర్ధమవుతోందన్న ప్రచారం జరుగుతోంది. కారును గంటకు 50 మైళ్ల వేగంతో నడుపుతు న్నాడని, ఒక శిక్షణ పొందిన డ్రైవర్కు అది చాలా తక్కువ వేగమనిక పోలీసు శాఖ ఒక ప్రకటనలో తెలిపిందన్నారు. వాడా ఆదెరర్ సర్టిపై చేశాడు. అయితే, జాహ్నవి మరణంపై పోలీసులు జరిపిన దర్యాప్తులో జేవ్ గంటకు 74 మైళ్ల వేగంతో కారు నడిపినట్లు తేలింది. ప్రమాదం జరిగిన ప్రాంతంలో గంటకు 25 మైళ్లకు మించి వేగంగా వాహనాలు నడపడానికి వీల్లేదని, దేవ్ అతి వేగంగా నడిపిన కారు ఢీకొని... జాహ్నవి 100 అడుగుల వేంర దూరంలో ఎగిరిపడి మరణించిందని పోలీసుల విచారణలో బయట పడింది. కాగా ఆడెక్టర్ వీడియో సంభాషణకు సంబంధించిన వీడియోపై నెటిజన్లు, ప్రవాస భారతీయులు ఎ మండిపడుతున్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. స్థానిక ప్రజాప్రతినిధులు కూడా జాహ్నవి కుటుంబానికి అండగా ఉండాలని కోరారు. భారతీయుల పట్ల అమెరికా పోలీసుల జాతీ అహంకారం చూపడం సరైనది కాదని తెలియజేశారు. కేంద్ర విదేశాంగ మంత్రి ఈ ఘటనపై సమగ్ర నివేదిక తీసుకొని జాహ్నవి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు కిరణ్,ఉపేంద్ర,మహేష్,రాఘవేంద్ర,బి.డి.ఎస్.ఎఫ్ నాయకులు జాన్,సాగర్, కృష్ణ,మహేష్ మరియు మహిళా విద్యార్థినులు పాల్గొన్నారు.

## అక్రమ కేసుల నుండి బాబు బయటకు రావాలి

### నవీన్ జ్ఞానేశ్వర్ ప్రత్యేక పూజలు



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 16 : భీమిలి వియోజిక వర్గం ఆనందపురం ( విశాఖ) టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు ను ఖండిస్తూ సత్వరమే అక్రమ కేసుల నుండి కడిగిన ముత్యం లా బయటకు రావాలనిఆకాంక్షిస్తూ వేములవలస పంచాయతీ ఉప సర్పంచ్, యువ నాయకుడు కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ భగవంతునికి ప్రత్యేక పూజలు జరిపారు. గంభీరం వద్ద గల శివాలయంలో ఆయన ప్రత్యేక పూజలు అందించారు. అనంతరం నవీన్ జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ఎటువంటి ఒత్తిడి లకు లోను కాకుండా చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని విజయ గణపతి వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వానపల్లి ఈశ్వరరావు, ఇలిపిల్లి సన్యాసిరావుతదితరులు పాల్గొన్నారు.

## తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కేంద్రంగా వినాయక విగ్రహాలు పంపిణీకి శ్రీకారం



తిరుపతి రూరల్, తిరుచానూరు, సెప్టెంబర్ 16 (ప్రజాపాలన న్యూస్): వినాయక చవితి పురస్కరించుకుని చంద్రగిరి నియోజకవర్గములో వినాయక విగ్రహాలు పంపిణీకి శ్రీకారం చుట్టిన ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి. ముఖ్య అతిథి టిటిడి ఈవో ధర్మా రెడ్డి..చంద్రగిరి నియోకవర్గంలో ప్రతి మండలం, గ్రామ గ్రామానికి విగ్రహాల తరలింపును జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా టీటీడీ ఇఓ ధర్మారెడ్డి వినాయకుని ప్రతిమకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక విగ్రహాల తయారీ, పంపిణీలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చొరవను తిరుపతి వినాయక నిమజ్జన కమిటీ అభినందించింది. తిరుపతి వినాయక నిమజ్జన కమిటీ సభ్యులు భానుప్రకాష్ రెడ్డి, సామంచి శ్రీనివాస్, నవీన్ కుమార్ రెడ్డి, మంగాటి గోపాల్ రెడ్డి తదితరులు విగ్రహాల పంపిణీలో పాల్గొన్నారు. తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుంచి చంద్రగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు వినాయక విగ్రహాలు తరలించారు.

చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ప్రభుత్వ విప్ మాట్లాడుతూ..

పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొల్పేలా.. పర్యావరణ హితంగా పేపర్ తో 1,060 పెద్ద విగ్రహాలు తయారు చేయించాం.. గత ఏడాది వినాయక చవితి అనంతరం నుంచి బొమ్మల తయారీనీ ప్రారంభించాము. చంద్రగిరి నియోజకవర్గంలో ప్రతి పంచాయితీలోని వీధి వీధికి పెద్ద విగ్రహాలు పంపిణీ చేస్తామని, 34 ప్రాంతాల నుంచి 108 గ్రామాలకు విగ్రహాలు అందజేస్తామన్నారు. గత మూడు నెలల కాలం నుంచి చిన్న మట్టి విగ్రహాల తయారీలో శ్రమించిన 430 మంది కుమ్మరి కార్మికులు 1 లక్ష 15 వేలు చిన్న మట్టి విగ్రహాలను తయారుచేసారన్నారు.

టిటిడి ఈవో ఏవి ధర్మా రెడ్డి మాట్లాడుతూ..

ప్రతి హిందువు జరుపుకునే తొలి పండుగ వినాయక చవితని, హిందూ ధర్మం పెంపొందేలా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో 1లక్ష 15 వేలు విగ్రహాలు తయారు చేయించడం అసామాన్య విషయమన్నారు. దేశంలోనే చంద్రగిరి నియోజకవర్గానిది ప్రత్యేక స్థానం ఉందన్నారు. దేశంలోనే ఇంత పెద్ద సంఖ్యలో మట్టి వినాయక విగ్రహాలను అందించడం ఏ ఒక్కరూ చేయలేనిదని అది కేవలం చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి వల్లా మాత్రమే సాధ్యమైందన్నారు. హిందూ ధర్మం పెంచి పోషిస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి , మోహిత్ రెడ్డి లకు వినాయక స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలన్నారు.

## పోరాటాల ద్వారానే ఎస్సీ వర్గీకరణ సాధ్యం

### గోనెగండ్లలో... 6వ రోజు కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు




గోనెగండ్ల ప్రజాపాలన ప్రతినిధి : ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్లలో ఏబిసిడి వర్గీకరణను సాధించుకోవడానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తితో... నిరంతర పోరాటాలే శరణ్యమని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంజహళ్లి పసే ద్దుల మహదేవ్ మాదిగ పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్ లో చట్టబద్ధత కల్పించాలని కోరుతూ... ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో ఆరవ రోజు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో.. మాదిగల నిరసన దీక్షలను కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన బిజెపి నేడు మాట తప్పి మాదిగలను మోసం చేసిందని ఆవేదన చెందారు. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు, ఇతర ఉప కులాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ సాధించుకునేంతవరకు ఈ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఆరవ రోజు దీక్షలో గోనెగండ్లకు చెందిన ఎస్సీ హమాలీలు నరసింహుడు, మద్దిలేటి, చిన్న కొండయ్య, సోమన్న, గోవిందు, హనుమంతు, రవి వర్మ, వెంకటేష్, శంకరన్న, రారాజు, వీరేష్, ఆదాము, జేమ్స్, మునిస్వామి, రాజు, కర్రెన్న తదితరులు కూర్చున్నారు

## ఇంటర్ విద్యార్థుల గొంతు కోసిన రాష్ట్ర ప్రభుత్వం



ఎమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి : ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థుల భవిష్యత్తును తీవ్రంగా నష్టం చేసిందని డిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు సురేంద్రబాబు అన్నారు ఈ సందర్భంగా ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఆయన మాట్లాడారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థులకు పుస్తకాలు ఇవ్వకుండా విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్న జగన్ సర్కార్ నిరంకుశ వైఖరి నశించాలని కోరారు అదేవిధంగా విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకాన్ని రద్దుచేసి విద్యార్థుల అర్ధాకలికి అర్ధ చదువులకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు కారణమయ్యారు ఇది రాష్ట్ర చరిత్రలో తీరని మచ్చ అని అన్నారు.విద్యార్థులకు పుస్తకాలు ఇవ్వకుంటే ఎట్లా చదువులు కొనసాగించాలని ప్రశ్నించారు.అంటే కాకుండా మధ్యాహ్న భోజనం పెట్టకుండా చదువులెట్లా సాగుతాయని అన్నారు. విద్యార్థులను విద్యకు దూరం చేయడం తప్ప మరే ఇతర అవకాశాలు ఇందులో లేవని అన్నారు.ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు వ్యతిరేక ప్రభుత్వమని రానున్న రోజుల్లో ఈ రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థులు సత్తా ఏమిటో నిరూపించే సమయం ఆసన్నమైందని, త్వరలో ఇంటర్ విద్యార్థులతో కలిసి ఉద్యమానికి శ్రీకారం చుట్టబోతున్నామని తెలిపారు.ఈ రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచైనా విద్యార్థులు సమస్యలు పరిష్కరించే విధంగా డిఎస్ఎఫ్ పోరాడుతుందని తెలిపారు.మన హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా విద్యార్థులందరికీ ఆయన పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎఫ్ తాలుక నాయకులు వీరేంద్ర, రాజు,ధనుష్, రాఘవ, మల్లీ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయటానికి పోటీలు దోహదపడతాయి: సదనం సత్యవాణి హరి



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: రోటరీ క్లబ్ సత్తెనపల్లి వారి ఆధ్వర్యంలో స్థానిక ఆరో వార్డులోని ఎంపీయుపి స్కూల్ హ్యారిస్ నందు హిందీ దివస్ సందర్భంగా పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు హిందీ పద్య పోటీలు, డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన వందమంది పైగా విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సదనం సత్యవాణి హరి మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయటానికి ఇలాంటి పోటీ పరీక్షలు ఎంతగానో దోహదపడతాయని, విద్యార్థులకు హిందీ భాష గొప్పతనాన్ని తెలియజేయడం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ హిందీ ఉపాధ్యాయులైన పటాన్ లాలూ ఖాన్ మరియు పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులైన గర్రె శ్రీనివాసరావు లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరో వార్డు నాయకులు సదనం హరి, రోటరీ క్లబ్ జోనల్ చైర్మన్ బెల్లంకొండ నాగ సాయిప్రసాద్, రోటరీ క్లబ్ అధ్యక్షులు మాతంగి సాంబశివరావు, సరికొండ రమాదేవి, వనమా నాగేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు శివారెడ్డి, విజయ కుమారి, శంషుద్దీన్, వెంకటేశ్వర్లుమేరీ, జానకి, జ్యోతిర్మయి, పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన హిందీ పద్య పోటీలలో విజేతలైన భవ్య శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ గర్ల్స్, వాత్సల్య శ్రీ రాఘవేంద్ర బాలకుటీర్, భాష ఎంపీయుపిఎస్ హ్యారిస్, హరి ఆక్స్ఫర్డ్ హైస్కూల్, మనోజ్ఞ వనమా లిఖిత్ గోకుల్ శ్రీ చైతన్య స్కూల్, మరియు డ్రాయింగ్ పోటీల్లో నూర్ భాషా కరంసా,నూర్ భాషా సమీరా, షేక్ మహమ్మద్ భాష, విజేతలుగా నిలవడం జరిగింది. వీరికి కౌన్సిలర్ చేతుల మీదగా బహుమతులు అందించడం జరిగింది.

## పల్నాడు జిల్లా యువజనోత్సవాలు-2023 పోటీలలో వాగ్దేవి డిగ్రీ విద్యార్థుల ప్రతిభ



పల్నాడు జిల్లా .నరసరావుపేట. సెప్టెంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి.): ఈ నెల 15-09-2023 న పల్నాడు జిల్లా నరసరావుపేట లోని భువనచంద్ర టౌన్ హాల్ నందు జరిగిన "పల్నాడు జిల్లా యువజనోత్సవాలు-2023" పోటీలలో మొత్తం 23 కళాశాలల విద్యార్థులు పాల్గొనగా వాగ్దేవి డిగ్రీ కాలేజీ విద్యార్థులు ఫోక్ డాన్స్ లో మొదటి బహుమతి మరియు Solo-Singingలో ద్వితీయ స్థానం సాధించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ కపలవాయి రాజేంద్రప్రసాద్ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు వీరు అర్హత సాధించారు. వీరు మంచి ప్రతిభతో రాష్ట్ర స్థాయిలో కూడా ప్రధమ స్థానం సాధిస్తారని ఆశిస్తున్నాము. జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ శ్యాంప్రసాద్ గారి చేతుల మీదుగా షీల్డ్ మరియు సర్టిఫికెట్స్ ప్రదానం జరిగిందని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులు లావణ్య, సమీరా, అమృత వర్షిణి, వాసవి, సుధారాణి, రేణుక, సరస్వతి, అమీనా, విజయ, వినయశ్రీ మరియు Singingలో అమృత. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను కళాశాల డైరెక్టర్స్ కాట్ల రామకోటేశ్వరరావు, రాయల శ్రీనివాసరావు, ఓగూరి నాగేశ్వర రావు, %ూ%.సురేష్ బాబు, మద్దుల కోటేశ్వరరావు, పాశం కృష్ణారావు, ఇస్కేపల్లి క్రిష్ణకిషోర్, అధ్యాపకులు మరియు సిబ్బంది అభినందించారు..

## పల్నాటి పులి డా. కోడెల శివప్రసాదరావు కి ఘన నివాళులు అర్పించిన టిడిపి నాయకులు




పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి.): పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పల్నాటి పులి, నవ్యాంధ్రప్రదేశ్ తొలి శాసనసభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు 4వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి, ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పించిన టిడిపి నేతలు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు పూదోట సునీల్, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, కార్యాలయ కార్యదర్శి గొట్టిపాటి జనార్దన్ బాబు, జిల్లా మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయ శ్రీ, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కుమ్మెత కోటిరెడ్డి, సీనియర్ నాయకులు మాజేటి వెంకటేష్, మక్కెన ఆంజనేయులు, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, తెలుగు యువత నాయకులు షేక్ రఫీ, పునుగోటి శ్రీను, శ్రీను, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిపి. కుమార్, కొట్టా విజయ్, మధు, సాగర్, రమేష్ తదితర నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ కోడెల శివప్రసాదరావు సామాన్య కుటుంబం నుంచి స్వయంకృషితో శిఖరంలా ఎదిగారని, రూపాయి డాక్టర్ గా పేరుపొందారని, అరాచకాలు, దౌర్జన్యాలకు అడ్డుగా నిలిచి పోరాడారని కొనియాడారు. అన్న ఎన్టీఆర్ పిలుపుతో రాజకీయాల్లోకి వచ్చి, ఆయన చేసిన పదవులకె వన్నె తెచ్చిన నేత డాక్టర్ కోడెల ని గుర్తు చేసుకున్నారు. నరసరావుపేట లో కోటప్పకొండ, స్టేడియం, టౌన్ హాల్, పట్టణమంతా రోడ్లు, పచ్చదనం ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి, పల్నాట ఫ్యాక్షన్ కి చరమగీతం పాడారన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నరసరావుపేట నియోజకవర్గం మున్సిపాలిటీ మరియు మండల అధ్యక్షులు




పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 16 (ప్రజాపాలన ప్రతినిధి.): నరసరావుపేట నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల, మున్సిపాలిటీ నూతనంగా అధ్యక్షులను నియమించారు. పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల, నరసరావుపేట మండలాలు మరియు మున్సిపాలిటీ అధ్యక్షులను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రొంపిచర్ల మండలాధ్యక్షుడిగా సంతగుడిపాడు గ్రామానికి చెందిన కురుకుంట్ల శ్రీనివాస రెడ్డి గారిని నియమించగా, నరసరావుపేట మండలాధ్యక్షుడిగా కాకాని గ్రామానికి చెందిన తన్నీరు శ్రీనివాసరావు , నరసరావుపేట మున్సిపాలిటీ అధ్యక్షులుగా పట్టణానికి చెందిన నరసరావుపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ %ూ.ూ% హనీఫ్ నియమితులయ్యారు నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అనుమతితో శుక్రవారం సాయంత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి అధికారికంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీలో ఎలాంటి విభేదాలకు తావులేకుండ అందరి సహాయ సహకారంతో పార్టీ విధివిధానాలకు ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీకి అత్యధిక ఓట్లు సాధించేందుకు కృషి చేస్తామన్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి మరియు నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## నాని "హాయ్ నాన్న" నుంచి ఫస్ట్ చార్ట్ బస్టర్ సాంగ్.!




నాచురల్ స్టార్ నాని హీరోగా తన కెరీర్ లో సెన్సేషనల్ హిట్ చిత్రం "దసరా" తర్వాత తన కెరీర్ లో బెంచ్ మార్క్ చిత్రం "హాయ్ నాన్న" చేస్తున్న సంగతి తెలిసిందే. మరి ఈ సినిమా నుంచి అయితే మేకర్స్ ఇప్పుడు మొట్ట మొదటి సాంగ్ ని రిలీజ్ చేశారు. సమయమా అనే ఈ లిరికల్ సాంగ్ ని అనురాగ్ కులకర్ణి ఆలపించగా ఇన్స్టంట్ గా క్లిక్ అయ్యే సాంగ్ లా అయితే ఇది అనిపించింది. అలాగే ఆల్రెడీ ఖుషి సినిమాతో అయితే చార్ట్ బస్టర్ ఆల్బమ్ ని అందించిన సంగీత దర్శకుడు హీషం అబ్దుల్ వహద్ ఈ చిత్రానికి కూడా అదిరే ఫస్ట్ సాంగ్ ని ఇచ్చాడు అని చెప్పొచ్చు. మరి ఫుల్ ఆల్బమ్ లో మిగతా సాంగ్స్ ఎలా ఉంటాయో చూడాలి. ఇక ఈ చిత్రంలో హీరోయిన్ గా మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటించగా యువ దర్శకుడు శౌర్యువ్ ఈ చిత్రానికి దర్శకత్వ బాధ్యతకు చేపట్టి డెబ్యూ ఇవ్వబోతున్నాడు. అలాగే వైరా ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు. అలాగే ఈ చిత్రం పాన్ ఇండియా వైడ్ రిలీజ్ కానుంది.

## 'టిల్లు స్క్వేర్' లో అందుకే లేను: నేహా శెట్టి



సాధారణంగా ఓ హిట్ సినిమాకు సీక్వెల్స్? వస్తున్నాయంటే.. అందులో కూడా దాదాపుగా మొదటి భాగంలో ఉన్న నటీనటులే కనపడుతుంటారు. అనుకోను కారణాల వల్ల కొన్ని సందర్భాల్లో మాత్రవే కొత్త వాళ్ళ కనిపిస్తుంటారు. బ్లాక్ బస్టర్ హిట్ 'డీజే టిల్లు' సీక్వెల్ 'టిల్లు స్క్వేర్'లో విషయంలో అదే జరిగింది. మొదటి భాగంలో తన యాక్టింగ్, గ్లామర్‌తో ఫుల్ క్రేజ్ సంపాదించున్న రాధిక పాత్ర పోషించిన హీరోయిన్ నేహాశెట్టి.. ఇప్పుడు సీక్వెల్‌లో నటించట్లేదు. దీంతో అమె ఎందుకు లేదన్న ప్రశ్న చాలా మందిలో చాలా కాలం నుంచి అలానే ఉ ఒడిపోయింది. అయితే తాజాగా అందుకు గల కారణాన్ని తెలిపింది నేహా. వివరాళ్లోకి వెళితే.. కన్నడ బ్యూటీ నేహా శెట్టికి కెరీర్?లో క్రేజ్? రావడానికి చాలా కాలమే పట్టింది. తెలుగులో 2018లో మెహబూబ చిత్రంతో అరంగేట్రం ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.. దాదాపు నాలుగేళ్ల తర్వాత 'డిజె టిల్లు' సూపర్ సక్సెన్‌ను అందుకుంది. ఈ చిత్రంలో రాధిక అనే నెగెటెవ్ షేడ్స్ ఉన్న బోల్డ్ పాత్రలో కనిపించింది. ఈ ముద్దుగుమ్మ బాడీ లాంగ్వేజ్, హాట్ లుక్స్, డైలాగ్స్, స్క్రీన్ ప్రెజెన్స్ అన్నీ బాగా క్లిక్ అయ్యాయి. యూత్?లో ఆమెకు ఎనలేని క్రేజ్, గుర్తింపు వచ్చింది. రాధికగా కుర్రాళ్ల గుండెల్లో కొలువుదీరిపోయింది. దీంతో 'టిల్లు స్క్వేర్'లో కూడా ఆమెనె ఉ ంటుందని అంతా అనుకున్నారు. కానీ అలా జరగలేదు. ఆమె స్థానంలో అనుపమ పరమేశ్వరన్ ఉండటం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసింది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ ముద్దుగుమ్మ ఈ విషయంపై మాట్లాడింది. 'టిల్లు స్క్వేర్' కొత్త కథతో రాబోతుందని, అది కొనసాగింపు కథ కాదని పేర్కొంది. అందుకే తాను ఈ సీక్వెల్?లో లేదని పేర్కొంది. "ఈ రోజుకి కూడా, చాలా మంది నాకు పాజిటివ్?గా కాస్త బోల్డ్?గా మెసేజ్?లు చేస్తుంటారు. సిద్ధు జొన్నలగడ్డను కలవమని లేదా % టిల్లు సీక్వెల్‌లో నటించమని అడుగుతుంటారు." అని నేహా శెట్టి పేర్కొంది. 'టిల్లు స్క్వేర్'లో ఏమైనా గెస్ట్ రోల్ చేస్తున్నారా అని అడిగిన ప్రశ్నకు కూడా ఆమె సమాధానం ఇచ్చింది.


ఈ విషయానికి సమాధానం తెలుసుకోవడానికి కొంతకాలం వేచి ఉండాలని చెప్పింది. కాగా, రీసెంట్?గా 'బెదురులంక 2012'తో విజయం అందుకుంది నేహా శెట్టి. మరో కొన్ని రోజుల్లో కిరణ్ అబ్బవరంతో కలిసి 'రూల్స్ రంజన్' చిత్రంతో థియేటర్లో సందడి చేయనుంది. అలాగే విశ్వక్ సేన్? 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' చిత్రంలోనూ నటించింది. ఇది కూడా త్వరలోనే విడుదల కానుంది.

## యూఎస్ లో అదరగొడుతున్న "మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి"



మన టాలీవుడ్ లేడీ సూపర్ స్టార్ హీరోయిన్ అనుష్క హీరోయిన్ గా చాలా కాలం గ్యాప్ తర్వాత చేసిన చిత్రమే "మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి". యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నవీన్ పొలిశెట్టి హీరోగా దర్శకుడు మహేష్ బాబు తెరకెక్కించిన ఈ చిత్రం సూపర్ సక్సెస్ ని అయితే సాధించి బాక్సాఫీస్ దగ్గర కూడా అదరగొట్టింది. ఇక ఈ చిత్రం అయితే తెలుగు స్టేట్స్ సహా యూఎస్ లో కూడా సాలిడ్ వసూళ్లు రాబడుతుండగా ఈ చిత్రం యూఎస్ లో అయితే అదిరే రన్ ని కొనసాగిస్తుంది.మరి ఈ చిత్రం యూఎస్ లో 1.4 మిలియన్ డాలర్స్ మార్క్ ని అందుకుంది. ఇలా స్ట్రాంగ్ హోల్డ్ తో కొనసాగుతున్న ఈ చిత్రం 2 మిలియన్ డాలర్స్ ని కూడా అందుకుంటుంది అని డిస్ట్రిబ్యూటర్స్ చెప్తున్నారు. మొత్తానికి అయితే అనుష్క మంచి కం బ్యాక్ ని ఇవ్వగా హీరో నవీన్ మరో హిట్ ని తన ఖాతాలో వేసుకున్నాడు అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి రాధాన్ సంగీతం అందించగా యూవీ క్రియేషన్స్ వారు నిర్మాణం వహించారు.

## మహేష్ నే కన్నడిగులు ఎందుకు టార్గెట్ చేసినట్లు?




పెట్టుబడులు పెట్టాలని ప్రతీ రాష్ట్రం కోరుకుంటుంది. ఏటా ప్రభుత్వాలు దేశ-విదేశాల్లో ఉన్న కంపెనీలతో ఎంఓయూలు కుదుర్చుకుంటాయి. మెట్రో సిటీలు..స్మార్ట్ సిటీలు వంటివి వృద్ధిలోకి వస్తున్నాయంటే కారణం పెట్టుబడులే. నేడు బెంగుళూరు మహానగరంగా.. సిలికాన్ సిటీగా మారిందంటే? కారణం దేశంలో అన్ని ప్రాంతాల వారు పెట్టుబడులు పెట్టడంతోనే సాధ్యమైంది. కేవలం కర్ణాటక రాష్ట్ర ప్రజలు.. ప్రభుత్వా లు తోనే వృద్ధిలోకి రాలేదు. మహానగరంలో ఎంతో మంది బిజినెస్ టైకూన్ల పెట్టుబడులతోనే అది సాధ్యమైంది. ఇప్పుడా విషయాన్ని కన్నడిగులు విస్మరించినట్లు తాజా సన్నివేశం చూస్తుంటే కనిపిస్తోంది. సూపర్ స్టార్ మహేష్ బిజినెస్ ని టార్గెట్ చేసినట్లు కనిపిస్తోంది. మా రాజధానిలోకి వచ్చి మీరు పెట్టుబడి పెట్టడం ఏంటి? మేము ఉండగా? అన్న కొత్త నిబంధన తెస్తున్నట్లు కనిపిస్తోంది. వివరాల్లోకి వెళ్తే.. ఏషియన్ భాగస్వామ్యంలో మహేష్ ఏడు తెరల మల్టీప్లెక్స్ ని నిర్మిస్తున్నారు. కేజీ రోడ్డులో ఉన్న కపాలి థియేటర్ స్థానంలో నిర్మాణం జరుగుతుంది. ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. ఎలాగైనా వచ్చే ఏడాదికల్లా పూర్తి చేసి లాంచ్ చేయాలన్నది ప్లాన్. దీనిలో భాగంగా కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. అయితే కన్నడిగులు దీనిపై విషయం చిమ్ముతున్నారు. మా ల్యాండ్ పై మీ పెట్టుబడులు ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తే ఇలాంటి వాళు ఇంకా చాలా మంది బెంగుళూరులో వ్యాపారాలు చేస్తారని అసూయ పడుతున్నారు. వాస్తవానికి కపాలి థియేటర్ అమ్మకానికి పెట్టారు. దాన్ని విక్రయించి ఆ స్థానంలో మహష్ అండ్ కో నిర్మాణం చేపడుతుంది. దీంతో కన్నడిగులు తమ అక్కసును..అసూయని ఆ రకంగా వెళ్లగక్కుతున్నారు. బెంగుళూరు లో ఇప్పటికే చాలా మల్టీప్లెక్స్ లు..స్టార్ హెూటల్స్ ఉన్నాయి. ఇవన్నీ ముంబై కేంద్రంగా నడుస్తోన్న కార్పోరేట్ గ్రూప్ సంస్థలు. మహేష్ మల్టీప్లెక్స్ కూడా అదే కోవకు చెందుతుంది. మరి కొత్తగా కన్నడిగులు స్థానికత అంశాన్ని తెరపైకి తీసుకురావడంలో రాజకీయ కోణం ఏదైనా ఉందా? అన్నది మరో సందేహం. ఇప్పటికే గచ్చిబౌలిలో మహేష్ ఏషియన్ సంస్థతో కలిసి ఏఎంబీ మాల్ నిర్మించిన సంగతి తెలిసిందే.

## హృదయాన్ని హత్తుకునేలా "మామా మశ్చీంద్ర" సాంగ్.!




యంగ్ అండ్ డెడికేటెడ్ హీరో నైట్రో స్టార్ సుధీర్ బాబు హీరోగా 'అమృతం' నటుడు ప్రముఖ రచయిత కూడా అయినటువంటి హర్ష వర్ధన్ దర్శకత్వంలో తెరకెక్కించిన లేటెస్ట్ చిత్రమే "మామా మశ్చీంద్ర". మరి ఈ చిత్రంలో సుధీర్ బాబు ప్రయోగాత్మకంగా మూడు భిన్నమైన పాత్రలను చేయగా మేకర్స్ అయితే ఈ సినిమా నుంచి మొదటి సాంగ్ ని ఇప్పుడు విడుదల చేశారు.అయితే ఈ సాంగ్ మాత్రం చాలా బ్యూటిఫుల్ గా ఒక సోల్ లో అందరి హృదయాలని హత్తుకునేలా ఉందని చెప్పాలి. అమ్మ పై వచ్చే పాటలు అన్నీ బాగుంటాయి. అదే విధంగా ఈ పాట కూడా చాలా బాగుంది అని చెప్పాలి. శ్రీనివాసన్ గాత్రం ఈ పాటకి కానీ సాహిత్యానికి కానీ పర్ఫెక్ట్ గా సెట్ కాగా సాంగ్ చూపించిన ప్లెజెంట్ విజువల్స్ కూడా బావున్నాయి. అలాగే చైతన్ భరద్వాజ్ నుంచి మరో బ్యూటిఫుల్ నెంబర్ వచ్చింది అని చెప్పొచ్చు. మరి ఈ చిత్రంలో మిర్నాలిని రవి ఈషా రెబ్బ లు నటించగా ఈ అక్టోబర్ 6న సినిమా రిలీజ్ కాబోతుంది.

## కిడా కోలా.. డేట్ వచ్చేసింది




టాలీవుడ్లో ఈ తరం యూత్‌ను బాగా ఆకట్టుకున్న దర్శకుల్లో తరుణ్ భాస్కర్ ఒకడు. తన తొలి చిత్రం 'పెళ్ళిచూపులు' ఎంతటి సంచలనం రేపిందో తెలిసిందే. విజయ్ దేవరకొండ అనే సెన్సేషనల్ హీరో ఈ సినిమాతోనే వెలుగులోకి వచ్చాడు. టాలీవుడ్లో ఇదొక ట్రెండ్ సెట్టింగ్ మూవీగా నిలిచింది. తరుణ్ రెండో సినిమా 'ఈ నగరానికి ఏమైంది' కూడా యూత్‌కు మాంచి కిక్ ఇచ్చింది. కాకపోతే 'పెళ్ళిచూపులు' స్థాయిలో ఇది కమర్షియల్ సక్సెస్ కాలేదు. కానీ కాలక్రమంలో ఈ మూవీ కల్ట్ స్టేటస్ తెచ్చుకుంది. ఈ మధ్యే ఈ చిత్రాన్ని రీ రిలీజ్ చేస్తే అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. యూత్‌లో తరుణ్‌కు మాంచి ఫాలోయింగ్ ఉన్నా.. అతను తరచుగా సినిమాలు చేయపోవడం తన అభిమానులకు నిరాశ కలిగించే విషయమే. 'పెళ్ళిచూపులు' రిలీజై ఏడేళ్లు దాటిపోగా.. ఇంకా తన మూడో సినిమా కూడా రిలీజ్ కాలేదు. 'ఈ నగరానికి ఏమైంది' తర్వాత చాలా గ్యాప్ తీసుకుని తరుణ్ తీసిన 'కీడా కోలా' కొన్ని నెలల కిందటే టీజర్‌తో ప్రేక్షకులను పలకరించింది. ఇది కూడా తరుణ్ మార్క్ యూత్‌ఫుల్, క్రేజీ ఎంటర్టైనర్ అని టీజర్ చూస్తే అర్థమైంది. టీజర్ వచ్చినప్పటి నుంచి రిలీజ్ కోసం ఎదురు చూస్తున్నారు తరుణ్ ఫ్యాన్స్. ఎట్టకేలకు ఈ సినిమా రిలీజ్ డేట్ ప్రకటించారు. నవంబరు 3న 'కీడా కోలా'ను రిలీజ్ చేస్తున్నట్లు ఒక క్రేజీ పోస్టర్ ద్వారా వెల్లడించాడు తరుణ్. '301 వెడ్స్ 21' వెబ్ సిరీస్‌తో పాపులర్ అయిన చైతన్యరావు ఈ చిత్రంతో కథానాయకుడిగా పరిచయం అవుతున్నాడు. తరుణ్ భాస్కర్ సైతం ఓ కీలక పాత్ర పోషిస్తున్న ఈ సినిమాలో బ్రహ్మానందం కూడా ఒక ప్రత్యేక పాత్ర చేశాడు. దసరా సినిమాల సందడి ముగిశాక.. వచ్చే తొలి వీకెండ్‌ను 'కీడా కోలా' టార్గెట్ చేసింది. ట్రైలర్ కూడా తరుణ్ శైలిలో క్రేజీగా ఉంటే ఈ సినిమాకు మంచి ఓపెనింగ్స్ రావడం ఖాయం.


### మాస్టర్ కీ టీవీ ఛానల్

మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం

మీ వార్తకు మీరే యజమాని..!

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతి రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :
1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

పతి ఒక్కరినీ భాగస్వాములు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం.
రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.